www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

సంపుటి : 15 సంచిక : 160

మంగళవారం 1, ఏప్రిల్ 2025

పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra

చీఫ్ ఎడిటర్ : యం.దాస్

akshithanews akshithatelugudaily







# భూములమ్మి పాలిస్తారా?

హెచ్‌సీయూలో స్టూడెంట్స్ లాఠీచార్జ్ దారుణం

పోలీసుల చర్యలతో భయానక వాతావరణం

విద్యార్థులంటే ప్రభుత్వానికి మానవత్వం లేదా

బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

వివరాలు 2లో

భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించాల్సిన గత్యంతరం ఏంవచ్చిందని, హెచ్‌సీయూ లో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ చేయడం దారుణమని బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములకు సంబంధించి మీడియాలో వచ్చిన దృశ్యాలు చూసి తెలంగాణ సమాజంలో బాధపడని వ్యక్తి లేడన్నారు.



# మళ్లీ టోల్ బాదుడు

వార్త 2లో





# ప్రజారోగ్యానికి రూ.64 వేల కోట్లు

- దారిద్ర్య రేఖ నుంచి 25 కోట్ల మందికి విముక్తి
- హిమాచల్ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

పేజీ 2లో



# తెలంగాణకు మరో మణిహారం

- గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం
- సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

పేజీ 2లో

ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది.





# ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీవ్ర నష్టం

తీరప్రాంత జీవజాలానికి ముప్పు ప్రధానికి రాసిన లేఖను విడుదల చేసిన రాహుల్

పేజీ 2లో

## రాజీవ్ యువ వికాస్ పథకం

# గడువు పొడిగింపు

- 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
- అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ-సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.



పేజీ 2లో

## హెచ్‌సియూ భూముల

# అమ్మకం దుర్మార్గం

- కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం
- విద్యార్థుల పోరాటం అభినందనీయం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

పేజీ 2లో





పేజీ 2లో

# మూడోసారి అధ్యక్షుడినయ్యే ఛాన్స్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



పేజీ 2లో

# ఆ భూములతో సెంట్రల్ వర్సిటీకి సంబంధం లేదు

మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్థన



పేజీ 2లో

# హెచ్‌సియూ భూముల వేలం తగదు

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

స్థానిక సంస్థల బలోపేతం బిజెపికే సాధ్యం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లి లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు.



# మళ్లీ టోల్ బాదుడు

## నేటి నుంచి అమల్లోకి రానున్న నిబంధనలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ చార్జీలు మరోసారి పెరిగాయి. పెరిగిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. హెచ్?ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్ఆర్‌ను ఐఆర్?బీ సంస్థ రెండేండ్ల క్రితం 30 ఏండ్ల కాలానికి లీజు తీసుకుంది. నిబంధనల ప్రకారం ఏటా 5 శాతం వరకు టోల్‌ఛార్జీలను పెంచుకునే వెసులుబాటు సంస్థకు కల్పించింది. ఇందులో భాగంగా టోల్? ధరలను పెంచింది. దీని ప్రకారం కారు, జీపు, వ్యాన్, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు 10 పైసలు పెంచింది. దీంతో ప్రస్తుతం కిలోమీటర్‌కు రూ.2.34గా ఉన్న చార్జీలు రూ.2.44కు పెరిగాయి. అదేవిధంగా మినీబస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు 20 పైసలు వడ్డించింది. దీంతో ప్రస్తుతం ఉన్న రూ.3.77 నుంచి రూ.3.94కు చేరింది. 2 యాక్సిల్ బస్సులకు కిలోమీటర్‌కు రూ.6.69 నుంచి రూ.7కు పెంచింది. భారీ వాహనాలకు కిలోమీటర్‌కు రూ.15.09 నుంచి రూ.15.78కు పెంచింది. ప్రతి ఏడాది ఏప్రిల్ 1న టోల్ చార్జీలను సంస్థ పెంచుతూ వస్తున్నది. ఇందులో భాగంగా గతేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జూన్ నుంచి పెరిగిన చార్జీలు అమల్లోకి వచ్చాయి. తాజాగా మరోసారి చార్జీలను పెంచింది.

# ప్రజారోగ్యానికి రూ.64 వేల కోట్లు

## దారిద్య్రరేఖ నుంచి 25 కోట్ల మందికి విముక్తి

## హిమాచల్ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

**సిమ్లా, అక్షిత ప్రతినిధి :**

ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. సోమవారం హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోడీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం 25 కోట్ల మందిని దారిద్య్రరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించిందని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు- అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేసింది. ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. గత పది సంవత్సరాల్లో 700కిపైగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 382 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 602 క్రిటికల్ కేర్ బాక్స్‌లు స్థాపించాము. నేడు దేశంలో 23 ఎయిమ్స్ ఆసుపత్రులు ఉన్నాయి. గతంలో వైద్య విద్యార్థులకు కేవలం 51 సీట్లు మాత్రమే ఉండేవి. నేడు వాటి సంఖ్యను 1,15,000కి పెంచాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 85 వేల సీట్లను పెంచనున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో హర్యానాలో కులతత్వం కారణంగా ఉద్యోగాలలో అవినీతి పెరిగిపోయి రాష్ట్ర పరువుపోయింది. కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో 80 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రజాస్వామ్యంలో కులం ఆధారంగా రాజకీయాలు జరగవని నిరూపించింది అని అమిత్‌షా అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్ర బడ్జెట్ 37 వేల కోట్లు ఉండేది. అదే ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని హర్యానాకు కేటాయించిన బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెరిగింది అని అమిత్‌షా హైలెట్ చేశారు.

# ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీవ్ర నష్టం

## తీరప్రాంత జీవజాలానికి ముప్పు

## ప్రధానికి రాసిన లేఖను

## విడుదల చేసి రాహుల్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో ఆఫ్‌షోర్ మైనింగ్ కు టెండర్లను రద్దు చేయాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీకి ఇటీవల లేఖ రాశారు. మార్చి 25న రాసిన లేఖ రాహుల్ వాట్సాప్ ద్వారా షేర్ చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుంది. జీవరాశికి జరిగే నష్టాన్ని అంచనా వేయకుండానే మైనింగ్‌కు ప్రైవేటు టెండర్లను ఆహ్వానించడం పట్ల తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాహుల్ లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌కు స్థానికుల అభిప్రాయం, పర్యావరణ అధ్యయనాలు నిర్వహించకుండా అనుమతించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మోడికి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు. ??ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) సవరణ చట్టం 2023 తీవ్ర అభ్యంతరాలను ఎదుర్కొందని రాహుల్ తెలిపారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో గనుల మంత్రిత్వశాఖ 13 ఆఫ్‌షోర్ బ్లాక్‌లకు లైసెన్స్ మంజూరు చేసినప్పుడు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మత్స్యకారులు నిరసన చేశారు. అలాగే ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల ముఖ్యంగా కొల్లంలో వినాశకరమైన ప్రభావం చూపుతుందని కేరళ విశ్వవిద్యాలయం లోని అక్వాటిక్ బయాలజీ మరియు ఫిషరీస్ విభాగానికి చెందిన మెరైన్ మానిటరింగ్ ల్యాబ్ (ఎంఎంఎల్) నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైందని రాహుల్ పేర్కొన్నారు. కేరళలో 11 లక్షల మందికిపైగా ప్రజలు చేపల వేటపై ఆధారపడుతున్నారు. ఈ మైనింగ్ వల్ల వారి జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ మైనింగ్ వల్ల ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని అంచనా వేయకుండానే ఉద్దేశపూర్వకంగానే మోడీ ప్రభుత్వం ప్రయివేటు-కి అప్పగించడం ఆందోళకరం అని ఆయన లేఖలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రయివేటు-టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని రాహుల్ లేఖలో పేర్కొన్నారు.

# మూడోసారి అధ్యక్షుడినయ్యే ఛాన్స్

## జోక్ కాదు..నిజమే చెబుతున్నాను

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్, అక్షిత ప్రతినిధి :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. తన పాలన ఎలా ఉంటుందో మరోసారి అందరికీ రుచిచూపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి కూడా అమెరికా అధ్యక్షుడు కావాలనుకుంటున్నారు. తాను మూడోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి మార్గాలున్నాయని ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ విషయంలో తాను జోక్ చేయడం లేదని వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూలో భాగంగా మరోమారు అధ్యక్షుడు కావాలనుకుంటు-న్నారా..? అందుకు ఏమైనా వ్యూహాలున్నాయా..? అన్న ప్రశ్న ట్రంప్‌కు ఎదురైంది. ఇందుకు ఆయన సమాధానమిస్తూ.. 'రాజ్యాంగం అనుమతించకపోయినా.. మూడోసారి అధ్యక్షుడు కావడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఈ విషయంలో నేను జోక్ చేయడం లేదు. నన్ను మూడోసారి కూడా అధ్యక్షుడిగా చూడాలని చాలామంది కోరుకుంటున్నారు. అయితే, దాని గురించి ఇప్పుడే మాట్లాడటం తొందరపాటే అవుతుంది. ఆ విషయం మీకు కూడా తెలుసని ట్రంప్ పేర్కొన్నారు. నిజానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తి రెండుసార్లకు మించి అధ్యక్ష పదవిని అధిష్ఠించడానికి వీల్లేదు. ట్రంప్ మూడోసారి అధ్యక్షుడు కావాలంటే 22వ రాజ్యాంగ సవరణను మార్చాల్సి ఉంటుంది. దానికి అమెరికా కాంగ్రెస్‌తోపాటు- రాష్ట్రాల ఆమోదం పొందాల్సి ఉంటుంది. అది చాలా కష్టమైన పని. అమెరికా చరిత్రలో ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ ఒక్కరే నాలుగుసార్లు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఇటు-వంటిది జరగకుండా నివారించడానికి 1951లో 22వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. అయితే, ట్రంప్ మాత్రం మూడోసారి, వీలైతే నాలుగోసారి కూడా అమెరికాను ఏలాలని కలలు కంటున్నారు. మూడోసారి అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించడంపై ఆయన ఇప్పటికే పలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి రెండుసార్లకు మించి దేశాధ్యక్ష పదవి చేపట్టేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలంటూ పాలక రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ (పార్లమెంటు-) సభ్యుడు యాండీ ఓగిల్స్ దిగువ సభలో ఇటీవలే సంయుక్త తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇది ఆమోదం పొందితే డొనాల్డ్ ట్రంప్ మూడుసార్లు అధ్యక్ష పదవికి ఎన్నిక కావడానికి వీలు కలుగుతుంది.

# భూములమ్మి పాలిస్తారా?

## హెచ్‌సీయూలో స్టూడెంట్స్ లాఠీచార్జ్ దారుణం

## పోలీసుల చర్యలతో భయానక వాతావరణం

## విద్యార్థులంటే ప్రభుత్వానికి మానవత్వం లేదా

## బీజేపీ కేంద్ర మంత్రి

## బండి సంజయ్ ఆగ్రహం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించాల్సిన గత్యంతరం ఏంవచ్చిందని, హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ చేయడం దారుణమని బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములకు సంబంధించి మీడియాలో వచ్చిన దృశ్యాలు చూసి తెలంగాణ సమాజంలో బాధపడని వ్యక్తి లేడన్నారు. విద్యార్థులను మానవత్వం లేకుండా లాక్కెళ్లడం దారుణమన్నారు. హెచ్‌సీయూలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. అమ్మాయిలను ఈడ్చుకెళ్తున్న వీడియోలు చూస్తే బాధేస్తోందన్నారు. ఆ వీడియోలను చూసి ప్రతీఒక్కరూ చలించిపోయారన్నారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూములకు అమ్మకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని విమర్శించారు. ఈనెల గడవాలంటే హెచ్‌సీయూ భూములను అమ్మాలనే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రాబోయే తరాలకు గజం జాగ కూడా ఉంచే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని భూములను అమ్మేస్తారని వ్యాఖ్యలు చేశారు. భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించడం ఏంటి.. కేఏపాల్‌కు రాష్ట్రం ఇచ్చినా భూములమ్మి పాలిస్తారని అన్నారు. భూములమ్మి రాష్ట్రాన్ని పాలించే ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో వారిని చితకబాదారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీ అరాచకం అధికమన్నారు. వెంటనే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్‌సీయూ భూములను అమ్ముతుంటే విద్యా కమిషన్ చైర్మన్‌లు, మెంబర్‌లు ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వీరంతా కూడా హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నట్లే అని అన్నారు. భూములను ఎలా అమ్ముకుంటారని ప్రశ్నిస్తే ఇంతకు తెగిస్తారా అంటూ మండిపడ్డారు. దొంగల్లా రాత్రి పూట జేసీబీలతో చదును చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అధికారంతో హెచ్‌సీయూకు వెళ్తున్నారని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను అమ్మొద్దంటే విద్యార్థులను అడ్డుకుని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. విద్యార్థుల ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్య లతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.

# తెలంగాణకు మరో మణిహారం

## గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం

## సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

## 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన

## అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు-చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ భూములతో సెంట్రల్ వర్సిటీకి సంబంధం లేదు

## మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్థన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సెంట్రల్ యూనివర్సిటీ భూములపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. హెచ్‌సియూకి పక్కనే ఆనుకుని ఉన్న ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రైవేట్ సంస్థలకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయ పోరాటం చేసి తిరిగి తెలంగాణ ప్రభుత్వం దక్కించుకుందని తెలిపారు. భూముల వేలం, అక్కడ చేపట్టబోయే అభివృద్ధి పనులతో యూనివర్సిటీకి ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. అభివృద్ధికి పనులకు ఇచ్చిన భూమిలో చెరువు లేదని స్పష్టం చేశారు. అవసరం అయితే మరోసారి హెచ్‌సియూ భూములపై ప్రభుత్వం పున: పరిశీలన చేస్తుందని హామీ ఇచ్చారు. యూనివర్సిటీ భూములను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టు-బడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- లో భూములు చదును చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులు ఆదివారం రాత్రి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అయితే అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు-చేసుకోకుండా పోలీసులు ముందస్తుగా భారీ భద్రతను ఏర్పాటు- చేశారు. యూనివర్సిటీ-పరిధిలోని 400 ఎకరాలను బుల్డోజర్లతో చదును చేసేందుకు ప్రయత్నించడంతో విద్యార్థి సంఘాలు అడ్డుకునేందుకు ప్రయత్నించాయి. వెంటనే పనులను ఆపాలని అక్కడే బైఠాయించి నిరసన తెలుపగా వారికి పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట చోటు-చేసుకుంది.

# హెచ్‌సియూ భూముల వేలం తగదు

## మొండిగా వెళితే అడ్డుకుంటామన్న ఈటెల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములు వేలం వేయాలనన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తప్పు పట్టారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్లక్ష్య చర్యను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. హైదరాబాద్ పర్యావరణానికి ఇతోధికంగా తోడ్పాటును అందిస్తున్న ఈ ప్రదేశాలను రక్షించాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ 400 ఎకరాల భూమిని వేలం వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన క్రూరమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం..విద్యార్థులను అణచివేయడం.. చెట్లను నరికివేయడంతోపాటు-పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ తరహా చర్యలను తెలంగాణలో కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ధర్జాగా చెరువు స్థలం కబ్జా

# హైడ్రా ఇటు చూడు..

- లంచాలు పుచ్చుకొని మౌనం పాటిస్తున్న అధికారులు
- వరుస సెలవులను ఆసరాగా చేసుకొని నిర్మాణం పూర్తి చేసి రంగులు వేసుకొన్న కబ్జాదారులు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చెరువులు, కుంటలను కాపాడుతామని ఎంతో అర్భాట%శీ%గా ప్రారంభించిన హైడ్రాకు తాజాగా జరుగుతున్న కబ్జాల విషయం తెలియయడం లేదు అంటే ఎవరు నమ్మరు. ఎందుకంటే ప్రభుత్వం లో పనిచేస్తున్న అధికారులకు రాష్టం లోని అన్ని ప్రాంతాలు, వ్యవస్థలు, వివిధ శాఖలకు సంబందించిన వివరాలు అధికారుల వద్ద ఉంటాయి. కానీ ఎవరైనా అడిగితే మాత్రం తెలియదు, అవునా చూస్తాము అంటారు. కంచే చేను మేస్తే అనే చందాన ఉంది శేరిలింగంపల్లి మండల పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ లోని పెద్ద కుంట చెరువు 121 సర్వే నెంబర్ లో గల చెరువు స్థలం లో దాదాపు 300 గజాల కు పైగా ఉన్న స్థలాన్ని కబ్జా చేసి, మక్త గ్రామానికి చెందిన మరో నాయకున్ని అడ్డం పెట్టుకొని పెద్ద రేకుల రూమ్ కట్టి, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాడు. ఎక్కడ కబ్జా జరిగినా వెంటనే చర్యలు తీసుకొనే అధికారులను డబ్బు కట్టలతో చర్యలు తీసుకోకుండా ఉన్నారు. కబ్జా దారులు నాయకుల అండదండలతో అధికారులు చర్యలు తీసుకోకుండా అడ్డుకట్ట వేసి యదేచ్ఛగా కబ్జా స్థలం లో నిర్మాణం పూర్తి చేశారు. వరుస సెలవులు రావడం తో కూడా కబ్జా దారులకు



కల్సివచ్చింది. వెంట వెంటనే నిర్మాణం పూర్తి చేసి రంగులు వేసి పాత నిర్మాణాల్లో కలిపేసే ప్రయత్నం చేసి అధికారుల కళ్ళకు గంతలు కట్టారు.

## ఎక్కడ సుందరి కరణ ?

నగరం లోని చెరువులను సుందరీకరిస్తామని చెప్పి ఇటీవల ఓ సంస్థకు సుందరీ కరణ పనులు అప్పగించారు. ఇదే అధనుగా భావించిన కబ్జా దారులు తమ అక్రమ నిర్మాణాన్ని సుందరీకరణ పేరుతో సు%శీ%దరికరించుకున్నారు. సుందరి కరణ పేరుతో కబ్జాలను ప్రోత్సహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలుసనీ అందరిని డబ్బులతో మ్యానేజ్ చేసి, అందరికి వాటాలు ఇచ్చి కబ్జా చేశారనీ, ఈ విషయం లో అన్ని శాఖల అధికారులు తమకే అనుకూలంగా ఉన్నారని సదరు కబ్జా దారులు చెప్పుకోవడంలో అర్థం ఏంటో వారికే తెలియాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు కల్సి కబ్జా స్థలాన్ని కాపాడాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.

## పత్తా లేని హైడ్రా...

## శేరిలింగంపల్లి వైపు చూడు

చెరువులను కుంటలను కాపాడుతామని కొన్నాళ్ళు హడావిడి చేసి ఇప్పుడు సైలెంట్ అయ్యారు. నీటి వనరులు పెంచడం కోసం ఏర్పాటైన హైడ్రా ఎక్కడా అని ఇరిగేషన్ అధికారులు చెరువును కాపాడడం కోసం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం లో ఆంతర్యం ఏమిటనీ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు తెలిసే జరుగుతుందనీ, అందుకే హైడ్రా అధికారులు పత్తా లేకుండా పోయారనీ వారు ఆరోపిస్తున్నారు.కాపాడాల్సిన అధికారులే చెరువులు, కుంటలను కబ్జా దారుల నుండి కాపాడాల్సింది, పోయి ఏమి తెలియనట్లు చూసి చూడనట్లు వదిలేశారు. చెరువును సుందరికరించాల్సింది పోయి కబ్జా దారులను వదిలేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా స్థలాన్ని కాపాడి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ పర్యావరణ వేత్తలు, ప్రజలు కోరుతున్నారు.

## హనుమకొండ ఈద్గాని సందర్శించిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గాను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు రంజాన్ ప్రార్ధనలు ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలు సీపీ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ వెంట హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్ సతీష్, సీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు విద్యార్థుల పై లాఠీ చార్జ్,అక్రమ అరెస్టుల పై ఎంసిపిఐ(యు) ఖండన..

### హెచ్ సి యు భూముల వేలం వేయడం ప్రభుత్వం విరమించుకోవాలి

### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**



రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను సమీకరించే పేరుతోహైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏప్రిల్ 8 నుండి 15 వరకు వేలం వేయనుంది. గత ప్రభుత్వ మాదిరిగానే ప్రభుత్వ భూములను వేలం వేస్తూ ప్రైవేటు సంస్థలకు వ్యక్తులకు ధారా దత్తం చేసే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరుస్తుంది. యూనివర్సిటీ భూములను వేలం వేయకూడదు విద్యా సముదాయాల అభివృద్ధి కోసం ఈ భూములను ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్ సి యు లోని విద్యార్థి సంఘాలు,విద్యార్థులు చేస్తున్న విజ్ఞప్తులను రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టి ఆ భూములలో చెట్లను సదును చేస్తూ భూమిని వేలం వేయడానికి తగిన ఏర్పాట్లు చేయడాన్ని ఖండిస్తూ నిరసనకు దిగిన విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జి చేయడం, రాత్రిపూట అరెస్టులు చేయడం, క్యాంపస్ రూములలో ఉంటున్న విద్యార్థులపై అమానుషంగా పోలీసులు ప్రవర్తించడం రాష్ట్ర ప్రభుత్వ పాలన పరాకష్టాత్వాన్ని గుర్తుచేస్తుంది. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామనే కల్లబొల్లి మాటలు తెలిపి విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తించడం సరికాదు. పోలీసులు విద్యార్థులపై జరిపిన లాఠీఛార్జ్, అక్రమ అరెస్టులు, భయ భ్రాంతులకు గురి చేయడం లాంటివి విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎంసిపిఐ(యు) పార్టీ డిమాండ్ చేస్తుంది. హెచ్ సి యు భూములలోని గజం స్థలం కూడా వేలం వేయకుండా విద్య సముదాయానికి పరీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ప్రజా ప్రయోజనాల అర్థం కాపాడవలసిన ప్రభుత్వ భూములను కార్పొరేట్ పెట్టుబడిదారి సంస్థలకు వ్యక్తులకు ధారాధత్వం చేసి గత ప్రభుత్వాల వలె ప్రజా వ్యతిరేక విధానాలను చవి చూడవలసి వస్తుందని ఎం సిపి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ హెచ్చరించారు.

## ఉగాది సందర్భంగా జగదీశ్వరగౌడ్ ను కలసిన యలమంచి ఉదయ్ కిరణ్, టీం సభ్యులు




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

విశ్వావసు నమః సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ యువనేత, మియాపూర్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ తన బృందంతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ను నల్లగండ్ల లోని ఆయన నివాసం లో కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు శరత్, వినోద్, వంశీ, కామినేని వాసు, ప్రవీణ్, నాగసాయి, సింహాచలం, చారి, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ సందర్భంగా బండి రమేష్ ను కలిసిన యలమంచి ఉదయ్ కిరణ్ టీం..

**కూకట్ పల్లి అక్షిత ప్రతినిధి...**

విశ్వావసు నమః సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ యువనేత, మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ తన బృందంతో కలిసి కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని వారి నివాసం లో కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు శరత్, వినోద్, వంశీ, కామినేని వాసు, ప్రవీణ్, నాగసాయి, సింహాచలం, చారి, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



### సమాజంలో శాంతి సామరస్యాలు, ఐక్యత సోదర భావాలు పెంపొందాలి...

### ఇమామ్ మౌలనా అబ్దుల్ ఖాదీర్ రషాది

### ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ పక్షాల నాయకులు



**కోదాడ అక్షిత ప్రతినిధి**



అల్లా ఆశీస్సులతో సమాజంలో శాంతి సామరస్యాలు ఐక్యత సోదర భావాలు పెంపొందాలని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాద్రి రషాదీ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఈద్గాలో రంజాన్ పర్వదినం సందర్భంగా సామూహిక ప్రార్ధనలు నిర్వహించి మాట్లాడారు. రంజాన్ మాసం లో ఆచరించిన ఉపవాస దీక్షల స్ఫూర్తితోనే అందరూ తమ జీవితాన్ని పరిపూర్ణంగా గడపాలన్నారు. దివ్య ఖురాన్ ఆవిర్భవించిన మాసం రంజాన్ మాసం అని రంజాన్ మాస దీవెనలు ప్రజలందరికీ కలగాలన్నారు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షకులకు మతాలకు కులాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ పండుగ అందరి జీవితాల్లో ఆనందాల నింపాలన్నారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.

### ఈద్గా వద్ద రాజకీయ పక్షాల ... రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు..

కోదాడ పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద సామూహిక ప్రార్ధనలో ఉన్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి సిపిఎం తదితర రాజకీయ పక్షాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ నివాసంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు ప్రముఖ సీనియర్ న్యాయవాది కే ఎల్ ఎన్ ప్రసాద్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ఆవుదొడ్డి ధన మూర్తి పూల బొకే అందజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో సన ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ నజీర్ సార్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్కే నయం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ కాజా ఏజసుద్దీన్ మాజీ వార్డు కౌన్సిలర్లు ఎస్కే షమ్మీ ఎండి కాజా ఫాతిమా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకలలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. మట్టేవాడ. ఎల్బీనగర్, ఖిలా వరంగల్, ఈద్గాల్లో ముస్లింల సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి ప్రసంగించారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి నేడు పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిగా ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# కాలిపోయింది నోట్ల కట్టలా? న్యాయమా?

## సంపాదకీయం...

ఢిల్లీ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికార నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు కట్టలకొద్ది కాలిపోయిన నోట్లు కనిపించాయనే కథనాలు దేశంలో సంచలనం కలిగించాయి. న్యాయ వ్యవస్థలో అవినీతి పెరిగిపోతున్నదనే అభిప్రాయాలు అనేక సార్లు వ్యక్తమవుతున్నా కొన్ని ఉదాహరణలు కనిపిస్తున్నా కోర్టు ధిక్కారం గురించిన సంకోచాలు, వ్యవస్థపై గౌరవం కారణంగా ఒక పరిధికి మించి అది చర్చకు రాలేదు. కానీ ఇప్పుడు మీడియాలో ఒక్కసారిగా ఈ ఉదంతం బయటికి రావడం, దానిపై నేరుగా భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా జోక్యం చేసుకుని ముగ్గురు హైకోర్టు సిజెలతో కమిటీని నియమించి విచారణ ప్రక్రియ ప్రారంభించడం, తగలబడినట్టు చెప్పబడే నోట్ల కట్టలను అత్యున్నత న్యాయస్థానమే పోస్టు చేయడం ఇవన్నీ సంచలనం కలిగించాయి. ఈ తరహా ఘటనలు గతంలో ఎప్పుడూ జరిగి వుండలేదన్నది వాస్తవం. ఇది న్యాయవ్యవస్థలో, నివేదించే మీడియాలో, పార్లమెంటులో రాజకీయ వర్గాల్లో అన్ని విధాల చర్చనీయమైంది.



ఎప్పుడూ న్యాయ వ్యవస్థపై వ్యాఖ్యల్లో ముందుండే రాజ్యసభ చైర్మన్ ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్ దీనిపైనా తీవ్రంగా స్పందించడమే గాక అన్ని పార్టీలతో చర్చించే బాధ్యత బిజెపి అధ్యక్షుడూ కేంద్రమంత్రి జె.పి. నడ్డాకు అప్పగించారు. అయితే గమనించాల్సినదేమంటే ఇప్పటికీ ఈ విషయమై న్యాయ వ్యవస్థ అంతర్గత పరిధిలో విచారణ ప్రక్రియ తప్ప మరే దర్యాప్తు మొదలు కాలేదు. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని కోరుతూ మాథ్యూ జె.నెడుంపర అనే సీనియర్ న్యాయవాది సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఓకా ధర్మాసనం కొట్టి వేసింది. విచారణ గురించిన వివరాలు తెలియరాకుండా దీన్ని చేపట్టడం తొందరపాటే అవుతుందని వ్యాఖ్యానించింది. అదే సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఒక మీడియా సదస్సులో పాల్గొంటూ సిజెఐ అనుమతి లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసే ప్రశ్న ఉత్పన్నం కాదని ప్రకటించారు. మరోవైపున సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు మేరకు కేంద్రం జస్టిస్ వర్మను ఆయన మాతృ స్థానమైన అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కాని వర్మకు న్యాయపరమైన బాధ్యతలు అప్పగించవద్దని అంతకు ముందు ఢిల్లీ హైకోర్టు సిజెను ఇప్పుడు అలహాబాద్ హైకోర్టు సిజెను కూడా ఆదేశించారు. సంచలన వార్తలు వచ్చాక అత్యున్నత జోక్యం తర్వాత కూడా జరుగుతున్నదేమిటనేది గానీ, ఏం చేయబోతున్నారనేది గాని స్పష్టత లేని పరిస్థితి ఏర్పడింది.

### తప్పులకు రక్షణలు

జస్టిస్ వర్మ ఉదంతంలో కోర్టుల మల్లగుల్లాలు ఒకటైతే పాలక బిజెపి స్పందనలు మరో కోణంలో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. ఎందుకంటే గతంలోనూ కొన్ని అవినీతి ఆరోపణలూ, తీవ్ర వివాదాలు వచ్చిన ఉదాహరణలు వున్నాయి. కానీ నేరుగా చర్య తీసుకున్న సందర్భాలు దాదాపు లేవు. ఎందుకంటే పైకి ఏమి చెప్పినా పాలక వర్గాలు ఎప్పుడూ న్యాయ వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకోవడానికే పాకులాడతాయి. చట్టం వ్యవస్థపై ఆధారపడి వుంటుంది గానీ వ్యవస్థ చట్టంపై ఆధారపడి వుండదని కారల్ మార్క్స్ చెప్పిన మాట ఎప్పుడూ మర్చిపోకూడదు. దీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ హయాంలో ఒక విధంగా న్యాయ వ్యవస్థ ఒత్తిడికి గురైతే బిజెపి హయాంలో అది మరింత బాహాటంగా కళ్లకు కడుతున్నది. నిబద్ధ న్యాయ వ్యవస్థ (కమిటెడ్ జ్యుడిషియరీ) వుండాలనేది ఇందిరా గాంధీ తరచూ చెప్పిన మాట. ఆఖరుకు ఆమె ప్రకటించిన ఎమర్జెన్సీ రాజ్యానికి కూడా అప్పటి సుప్రీం కోర్టు ఆమోద ముద్ర వేసింది. ఎప్పుడూ ఆ విషయాన్ని వల్లించే బిజెపి హయాంలో ఇది మరింత దారుణంగా తయారైంది. పి.వి నరసింహారావు హయాంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామస్వామిని అభిశంసించేందుకు పార్లమెంటు చర్యలు తీసుకున్నా నాటి ప్రభుత్వం బయటపడేసింది. సిజెఐగా పనిచేసిన జస్టిస్ బాలకృష్ణన్‌పై ఆరోపణలు వస్తే కేంద్రం ఏ చర్యా తీసుకోలేదు. తర్వాత ఆయనకు మానవ హక్కుల కమిషన్ చైర్మన్ పదవి దక్కింది. బిజెపి హయాంలో కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సౌమిత్ర ఛటర్జీని కూడా అభిశంసించిన పరిస్థితి ఏర్పడితే ఆయన రాజీనామా చేసి బయటపడ్డారు. సిజెఐగా వుండగానే జస్టిస్ రంజన్ గొగోరు పాలనా నిర్వహణ తీరుపై సహచర న్యాయమూర్తులే తీవ్రంగా తిరగబడినా-ఆయనపై వ్యక్తిగత ఆరోపణలు వచ్చినా సురక్షితంగా పదవీ కాలం పూర్తి చేసుకుని కొద్ది రోజులలోనే మోడీ సర్కారు నామినేషన్‌తో రాజ్యసభకు వెళ్లారు. ఇప్పటికే కార్పొరేట్ శక్తులు కాషాయ నేతలూ న్యాయ వ్యవస్థను అదుపులోకి తెచ్చుకోవాలని చూస్తున్న నేపథ్యంలో ఉన్నత న్యాయమూర్తులే ఆరోపణలకు గురవుతున్న స్థితిలో రాజ్యాంగ స్ఫూర్తితో ఈ సవాలును ఎదుర్కొనవలసి వుంటుంది.

### కేంద్రానికి తాళాలివ్వాలా?

వివిధ పాలక పార్టీల నేతలూ ప్రభుత్వాలు ఆ యా సమయాల్లో తమ అనుకూలతను బట్టి న్యాయవ్యవస్థ క్రియాశీలతపైన ఆగ్రహం వ్యక్తం చేస్తుంటారు. లేదా కొనియాడుతుంటారు. న్యాయమూర్తులు కూడా పరిపరి విధాల స్పందిస్తుంటారు. నీతివంతమైన న్యాయమూర్తులు అనేకమంది ప్రజాస్వామిక స్ఫూర్తి, విశ్వసనీయత, ప్రజల పట్ల నిబద్ధత కోసం కృషి చేస్తుంటారు కూడా, అయితే పాలకవర్గ వ్యవస్థ తన వ్యూహాలకు అనుగుణంగానే అడుగులు వేస్తుంటుంది. ఇదే రాజ్యాంగ మౌలిక స్వభావం గురించిన ప్రస్తావన వచ్చినపుడు ఇదే ధంకర్ కోర్టులపై దాడి చేయడం చూశాం. ఎప్పుడు ఎలాంటి వివాదం వచ్చినా న్యాయమూర్తుల నియామకం కేంద్రం చేతుల్లోకి తీసుకోవడమే పరిష్కారమన్నట్టు మాట్లాడేవారిని చూస్తుంటాం. చూడటమే కాదు, నిజంగానే న్యాయమూర్తుల నియామకం జాప్యం చేస్తూ ముప్పుతిప్పలు పెట్టడం వాస్తవం. ఈ విషయంలో మాజీ సిజెఐ డి.వై.చంద్రచూడ్ ధర్మాసనం గత సెప్టెంబరులో చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన ఆదేశాలు కోర్టు ఆగ్రహాన్ని వెల్లడించాయి సీనియర్ న్యాయమూర్తులతో కూడిన కొలీజియం సిఫార్సు చేసిన పేర్లను పక్కన పెట్టడానికి కారణం ఏమిటి అని ఆయన కేంద్రాన్ని నిలదీశారు. ఎడతెగని ఆలస్యం చేసి గుండు గుత్తగా వెనక్కు పంపితే ఏమని అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఢిల్లీ హైకోర్టుకు జస్టిస్ సురేష్ కుమార్, పంజాబ్-హర్యానా హైకోర్టుకు జస్టిస్ శాంతాబాయి, జమ్మూ కాశ్మీర్ లడక్ హైకోర్టుకు జస్టిస్ తషి రబ్బాన్‌ను పంపించాలంటూ చేసిన సిఫా ర్సులను వెనక్కు తీసుకోవడానికి కూడా న్యాయస్థానం సిద్ధపడింది. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా జాన్ సత్యంను సుప్రీం కోర్టు కొలీ జియం 2022 ఫిబ్రవరిలో సిఫార్సు చేసింది. 2023 జనవ రిలో పున రుద్ఘాటించింది. అయినప్పటికీ ఇవి జరగలేదు. జార?ండ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.సారంగి పేరును ఆలస్యంగా ఖరారు చేయ డంవల్ల ఆయన 15 రోజులు మాత్రమే సిజెగా పని చేసి దిగిపోవాల్సి వచ్చింది!

---

## ఈద్గా వద్ద ప్రార్ధనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...



**జనగామ, అక్షత ప్రతినిధి:**

రంజాన్ పండుగ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని గీత నగర్ లోని ఈద్గా వద్ద ప్రార్ధనలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, మతపెద్దలు, ప్రజాప్రతినిధులు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రం లోని గీత నగర్ లోని ఖబరస్థాన్ వద్ద ఈద్గా ప్రార్థన మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, డి.సి.పి. రాజమహేంద్రనాయక్, ఏ.సి.పి. నితిన్ చేతన్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, టి.ఎం.జి.ఓ.అధ్యక్షులు ఖాజా పాషా జిల్లా కలెక్టర్ కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి :**

పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, బీ.ఆర్.ఎస్ పార్టీ మైనారిటీ నాయకుడు సజ్జుపాషా,మరియు అమనగల్ మార్కెట్ మాజీ డైరెక్టర్ కలీల్ గారి ఆహ్వానం మేరకు వారి అతిథ్యాని స్వీకరించి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ శేఖర్ యాదవ్,రాంపూర్ ఆలయ మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్,గులాం హుసైన్,రవూఫ్,పాషా, చిల్కంశేఖర్ ,రవిచారి,పాండు,రవి,వెంకటేష్,అశోక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు



## ఈద్గాల్లో ముస్లింల ప్రార్థనలు





### వక్ఫ్ బిల్లుకు నిరసిస్తూ నల్ల రిబ్బన్లతో నమాజ్

**మిర్యాలగూడ మార్చి 31 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం, పట్టణంలోని ఈద్గాలలో ఈదుల్ ఫిత్ర్ (రంజాన్) నమాజ్ ఘనంగా నిర్వహించారు. ఒకవైపు సంతోషంగా ఈద్గాలకు తరలి వస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న వక్ఫ్ బిల్లుకు నిరసనగా నల్ల రిబ్బన్లు చేతికి కట్టుకుని నమాజ్ చేశారు.ఈ సందర్భంగా ఆయా ఈద్గాలలో నమాజ్ చేయించిన ముఫ్తీ రియాజ్, ముఫ్తీ ఇమ్రాన్, మౌలానా ఎండి.వలియుల్లా, మౌలానా మగ్దూం, హఫీజ్ అక్బర్ లు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం దురుద్దేశ్య పూర్వకంగా, వక్ఫ్ ఆస్తులన్నీ స్వాధీనం చేసుకోవాలని దురాలోచనను తిప్పి కొట్టేందుకు ఆలిండియా పర్సనల్ లా బోర్డు, జమైతే ఉలేమా యే హింద్ పిలుపు మేరకు నిరసనచేస్తున్నామని వారన్నారు. అదేవిధంగా జమైతే అవామ్ అధ్యక్షుడు ఎం.ఎ. సమీఖాద్రి మాట్లాడుతూ వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు.

## క్రమశిక్షణకు..భక్తి భావానికి ప్రతీక రంజాన్



### తోపుచర్లలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణి

### కాంగ్రేస్ నేత గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

అతి పవిత్రమైన రంజాన్ మన అందరిలో క్రమశిక్షణ,సోదర భావాన్ని పెంపోందించి,మనలో కొత్త ఉత్సాహన్ని నింపాలని సీనియర్ కాంగ్రేస్ పార్టీ నాయకులు తోపుచర్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినాన్నిపురస్కరించుకొని మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని ముస్లిం సోదరులకు కాంగ్రేస్ నేత గడ్డం పురుషోత్తంరెడ్డి-పిఆర్ ఆర్థిక సహకారంతో అందించిన రంజాన్ తోఫా లను ముస్లింలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నెలరోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలను చేపట్టి దేశ సౌభాగ్యంతో పాటు ప్రపంచ మానవాళి సుభిక్షంగా ఉండాలని అల్లాను వేడుకోవడం అభినందనీయమన్నారు. మతసామరస్యానికి సోదర భావానికి ప్రతీక రంజాన్ పర్వదినాన్ని పేద ధనిక భేదం లేకుండా అందరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని లక్ష్యంతో రంజాన్ తోఫాలను పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చిన గడ్డం పురుషోత్తంరెడ్డిని అభినందించారు. ఈసందర్భంగాముస్లింసోదరసోదరీమణులందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, తోపుచర్ల, గంద్రవానిగూడెం గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచులు మంగ యాదగిరి, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, మునగాల రామచంద్రారెడ్డి, ఎరుకల వెంకన్న, వేములపల్లి సహకార సంఘం డైరెక్టర్ బట్టు మాధవరెడ్డి, నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, ఆరూరి నరేష్, సంకలమద్ది మధుసూదన్ రెడ్డి,మంగ ఆంజనేయులు, వల్లపుదాసు జనార్ధన్, రాములు, దేవయ్య, నన్నేబోయిన జానయ్య, సైదులు, రామకృష్ణ, బొమ్మపాలెం రవి, ఉగ్గం రామకృష్ణ, రాచూరి యాదగిరి, బొప్పని లక్ష్మయ్య, కిన్నెర శ్రవణ్,బొప్పని శ్రవణ్, లతోపాటు ముస్లింసోదరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# ధోనీ నిలకడలా ఆడలేకపోతున్నాడు

## ధోనీపై పరోక్ష వ్యాఖ్యలు చేసిన భజ్జీ!





**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2025 సీజన్ లో భాగంగా రాజస్థాన్ రాయల్స్ పై చెన్నై సూపర్ కింగ్స్ 9 పరుగుల తేడాతో ఓడిపోయింది. రాజస్థాన్ విధించిన 183 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన చెన్నై 176 రన్స్ కే పరిమితమైంది. సీఎస్కే స్టార్ బ్యాటర్ ఎంఎస్ ధోనీ ఏడో స్థానంలో బ్యాటింగ్ వచ్చి 11 బంతుల్లో 16 పరుగులు బాదాడు. అయినప్పటికీ జట్టును విజయపథంలో నడిపించలేకపోయాడు. ఈ క్రమంలో ధోనీ నిలకడ, స్థిరత్వంపై మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. "సీఎస్కే బ్యాటర్ ఎంఎస్ ధోనీని మనం నిందించలేము. చెన్నై బ్యాటర్లను కట్టడి చేసిన ఘనత రాజస్థాన్ రాయల్స్ బౌలర్లకే దక్కుతుంది. ధోని, జడేజా గతంలో ఇలాంటి పరిస్థితుల్లో మ్యాచ్ లను గెలిపించారు. కానీ ఈసారి అలా చేయలేకపోయారు. ఎంఎస్ ధోనీ గతంలోలాగా ఆడలేకపోతున్నాడు. అతడి స్థిరత్వం ప్రశ్నార్థకమవుతోంది. జడేజా లాంటి ప్లేయర్ ఆఖరి వరకు ఉండి జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. ధోని, జడేజా క్రీజులో ఉన్నా రాజస్థాన్ బౌలర్లు ఏం ఇబ్బందిపడలేదు. వారి పనివారు చేశారు." అని భజ్జీ వ్యాఖ్యానించాడు. ఆదివారం రాజస్థాన్ తో చెన్నై తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ చెన్నై 183 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. లక్ష్య ఛేదనలో చెన్నై మొదటి నుంచే తడబడింది. టార్గెట్ మరీ పెద్దదేమీ కాకపోయినా, రచిన్ రవీంద్ర తొలి ఓవర్లోనే ఔట్ కావడం వల్ల సీఎస్కే ఛేదన కష్టంగా మారింది. పరుగులు అంత ఈజీగా రాలేదు. రాహుల్ త్రిపాఠి (23) కొన్ని షాట్లతో మెరిపించాడు. శివమ్ దూబె (18) ఫర్వాలేదనిపించాడు. విజయ్ శంకర్ (9) నిరాశపర్చాడు. ఈ క్రమంలో కెప్టెన్ రుతురాజ్ (63) చెన్నైను ఆదుకున్నాడు. జడేజాతో కలిసి మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. కానీ సాధించాల్సిన రన్ రేట్ భారీగా పెరిగిపోయింది. హసరంగ బౌలింగ్ లో ఓ సిక్సర్ బాదిన తర్వాత బంతికే పెవిలియన్ కు చేరాడు. దీంతో సీఎస్కే పై ఒత్తిడి పెరిగిపోయింది. అనంతరం క్రీజులో ఉన్న ధోని, జడేజా వేగంగా ఆడలేకపోవడం వల్ల ఆఖరి రెండు ఓవర్లలో చెన్నై 39 పరుగులు చేయాల్సి వచ్చింది. తుషార్ వేసిన 19వ ఓవర్లో ధోని ఫోర్, సిక్స్- జడేజా ఓ సిక్సర్ కొట్టడం వల్ల మ్యాచ్ క్లోజ్ గా వచ్చింది. కానీ చివరి ఓవర్లో సందీప్ శర్మ అద్భుతంగా బౌలింగ్ వేశాడు. ధోనీని అవుట్ చేయడం వల్ల చెన్నై ఓటమి దాదాపు ఖరారైపోయింది. జడేజా ఆఖరి వరకు ఉన్నా జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. 22 బంతుల్లో 32 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు.

## వీల్‌చైర్‌లోనూ ద్రావిడ్ జట్టుకు సేవలు..

**అక్షిత ప్రతినిధి :**

రాజస్థాన్ రాయల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్‌కు ముందు ఒక అద్భుతమైన దృశ్యం అభిమానులను ఆకర్షించింది. మ్యాచ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్ ఓవల్‌కి వచ్చి పిచ్‌ను వీల్‌చైర్‌లోనే పరిశీలించారు. ఇది కేవలం ఫిజికల్ డిజబిలిటీ అయినా కూడా తన బాధ్యతను వదలకుండా చేసిన పని. ద్రావిడ్ ఈ సమర్పణతో మరోసారి "ద వాల్" అన్న తన పేరు సార్ధకతను చూపించారు. ఒక స్థానిక మ్యాచ్‌లో గాయపడిన ద్రావిడ్, కాలికి గాయం అయినా కూడా తన పనిని విస్మరించలేదు. ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు బెంగళూరులో ఈ గాయం చోటు చేసుకుంది. అయితే, గువాహటిలో మ్యాచ్‌కు ముందు బర్సాపరా స్టేడియంలో జరిగిన దృశ్యం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. వీల్‌చైర్‌లో ఆయన 22-యార్డు పిచ్‌కి వచ్చి దాన్ని పరిశీలించడం ఎంతో మందిని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనను కమెంటేటర్ మంజ్రేకర్, అంబటి రాయుడు గమనించి ప్రసారంలోనే ఆసక్తిగా చర్చించారు. రాయుడు చేసిన వ్యాఖ్యలు, మంజ్రేకర్ మెచ్చుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ద్రావిడ్ తన కర్తవ్యాన్ని ఎంతగానో ప్రాధాన్యత ఇస్తారన్నది మరోసారి రుజువైంది. అటు మ్యాచ్ ఫలితంలో రాజస్థాన్ రాయల్స్ ఆరు పరుగుల తేడాతో చెన్నైపై విజయాన్ని సాధించింది. నితీష్ రానా 81 పరుగులతో ఆకాశాన్ని తాకిన ఇన్నింగ్స్ ఆడాడు. చెన్నై తరఫున ఓపెనింగ్‌లో రాచిన్ రవీంద్ర త్వరగా అవుట్ కావడంతోనే రన్‌చేస్‌పై ప్రభావం పడింది. చివరికి రాజస్థాన్ చేతిలో పరాజయం పాలైంది.



# మేడ్చల్ ఫస్ట్.. ములుగు లాస్ట్..

## పరిశ్రమల అనుమతుల్లో భారీ తేడాలు

## 2024-25లో 1,476 ఇండస్ట్రీలకు ఓకే

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

**తయారీ రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీఎస్ఐపాస్‌కి పారిశ్రామిక వర్గాల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నది. ఇదే క్రమం లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1,476 పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి అనుమతులు మంజూరయ్యాయి. వీటిద్వారా రూ. 9,850 కోట్ల పెట్టుబడులు రానుండగా, తద్వారా 38,598 మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ పరిశ్రమల అనుమతుల్లో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా ములుగు జిల్లా చివరిస్థానానికి పరిమితమైంది. మేడ్చల్‌లో 262 యూనిట్ల ఏర్పాటునకు సంబంధించి అనుమతులు లభించగా.. ములుగులో కేవలం 5 మాత్రం ఏర్పాటయ్యాయి. అలాగే, రూ.5,155 కోట్ల పెట్టుబడులు, 8,857 మందికి ఉపాధి అవకాశాలతో రంగారెడ్డి జిల్లా మొదటి స్థానాన్ని కైవ సం చేసుకున్నది. ప్రభు త్వం విడుదల చేసిన 2024-25 సామాజిక ఆర్థిక సర్వే ప్రకారం ఈ విషయం వెల్లడైంది. కొత్త పరిశ్రమల అనుమతులు, ఉపాధి అవకాశాల విషయంలో జిల్లాలవారీగా చూసుకుంటే అత్యధికంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి. సంగారెడ్డి, రంగారెడ్డి ప్రథమ మూడు స్థానాల్లో నిలిచాయి. పెట్టుబడుల విషయంలో సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి 1, 3 స్థానాల్లో ఉన్నాయి.**

### సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వాటా..

తయారీ రంగంలో ఏర్పాటైన పరిశ్రమల్లో అత్యధికంగా 67.23 శాతం సూక్ష్మ పరిశ్రమలే ఉన్నాయి. వీటిపై పెట్టుబడి మాత్రం అత్యల్పంగా 1.70శాతం కాగా, ఉద్యోగావకాశాల్లో 24.97శాతంతో చిన్న పరిశ్రమల తరువాతి స్థానంలో ఇవి నిలిచాయి. భారీ పరిశ్రమల విషయానికొస్తే, మొత్తం యూనిట్లలో వీటి వాటా 0.96 శాతం మాత్రమే కాగా, పెట్టుబడుల్లో 52.55 శాతం, ఉపాధిలో 22.99 శాతం వాటా ఉంది. చిన్న పరిశ్రమల వాటా 27.74 శాతం కాగా, మధ్యతరహా పరిశ్రమల వాటా 12.25 శాతం వాటా ఉంది. అలాగే పెట్టుబడుల్లో మధ్య తరహా పరిశ్రమల వాటా 12.06శాతం ఉండగా, చిన్న పరిశ్రమల వాటా 11.28శాతంగా ఉంది.

### పరిశ్రమల్లో కార్మికులు 22 శాతమే..

తెలంగాణలో అన్ని రకాల కార్మికుల్లో 22.75 శాతం పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. అలాగే పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల్లో 56.40శాతం తయారీ రంగంలో పనిచేస్తుండగా, 41.10శాతం మంది నిర్మాణ రంగంలో ఉపాధి పొందుతున్నారు. మైనింగ్‌లో 1.01 శాతం, ఎలక్ట్రికల్‌సహా ఇతర రంగాల్లో 1.49శాతం మంది పనిచేస్తున్నారు. పరిశ్రమలు, వాటి అనుబంధ రంగాల్లో గ్రామీణ ప్రాంతాల్లో 55.65శాతం, పట్టణ ప్రాంతాల్లో 57.41 శాతం మంది ఉపాధి పొందుతున్నారు. తయారీరంగ పరిశ్రమల్లో 77.3 2శాతం మంది మహిళలు పనిచేస్తున్నట్లు, నిర్మాణ రంగంలో పురుషులు 52.87 శాతం ఉండగా, మహిళలు 22.68శాతం మంది పనిచేస్తున్నట్లు సామాజిక ఆర్థిక సర్వే వెల్లడించింది.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## ఎక్స్‌ను అమ్మేసిన మస్క్

### డీల్ విలువ రూ.2.7 లక్షల కోట్లు

**వాషింగ్టన్, అక్షిత ప్రతినిధి :**

ప్రపంచ కుబేరుడు టెస్లా, స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ తీసుకొచ్చిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' ప్రపంచ సంచలనంగా మారింది. తక్కువ సమయంలోనే 'గ్రోక్'తో ఎలాన్ మస్క్ సంపాదన పెరగటంతో..తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'ను గ్రోక్‌తో అనుసంధానం చేసేందుకు చర్యలకు శ్రీకారంచుట్టారు. ఇందుకోసం తాను స్థాపించిన స్టార్టప్ కంపెనీ 'ఎక్స్ ఏఐ'కు 'ఎక్స్' (ట్విట్టర్)ను విక్రయించినట్టు మస్క్ తాజాగా ప్రకటించారు. ఎక్స్ వేదికగా శనివారం ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. సొంత స్టార్టప్ కంపెనీ 'ఎక్స్ ఏఐ' అభివృద్ధి చేసిన చాట్‌బాట్ 'గ్రోక్'..పెద్ద ఎత్తున నెటిజన్ల ఆదరణ చూరగొంటున్నది. రూ.2.80 లక్షల కోట్లకు ఎక్స్‌ను అమ్మినట్టు మస్క్ స్వయంగా తెలిపారు. ఈ లావాదేవీలు పూర్తిగా స్టాక్ రూపంలో జరిగిందని, దీంతో ఎక్స్‌ఏఐ విలువ 80 బిలియన్ డాలర్లుగా ఉన్నదని మస్క్ పేర్కొన్నారు. అధునాతన ఏఐ టెక్నాలజీని 'ఎక్స్'కు అనుసంధానం చేయటం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని మస్క్ తన పోస్టులో తెలిపారు. ప్రస్తుతం 'ఎక్స్'కు ప్రపంచవ్యాప్తంగా సుమారుగా 60 కోట్ల మంది యూజర్లు ఉన్నట్టు సమాచారం. 2022 అక్టోబర్‌లో సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్‌ను 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన ఆ తర్వాత దీని పేరును ఎక్స్‌గా మార్చింది. డాటా, మాడల్స్, కంప్యూట్, డిస్ట్రిబ్యూషన్, ప్రతిభను అనుసంధానం చేయడానికి అడుగువేస్తున్నాం..ఇది ప్రపంచాన్ని ప్రతిబింభించడమే కాకుండా మానవ పురోగతిని మరింత వేగవంతంగా చేసే సమర్థవంతమైన నివేదికను నిర్మించడానికి వీలు కల్పిస్తున్నదని మస్క్ పేర్కొన్నారు.

# కార్బైడ్ రహిత మామిడిపండ్ల మేళా



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పెవిలియన్ గ్రౌండ్ నందు కార్బైడ్ రహిత మామిడిపండ్ల మేళాను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు.గత 13 సంవత్సరాల అనుభవంతో కామేపల్లి మండలానికి చెందిన ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ కార్బైడ్ రహిత మామిడిపండ్లను ఖమ్మం నగర ప్రజలకు అందిస్తున్నారు. ఈ సీజన్ కు మామిడిపండ్ల కొరత చాలా ఎక్కువగా ఉందని పంట సరిగా దిగుమతి రాలేదని అన్ని రకాల మామిడి పండ్లను ఖమ్మం నగర ప్రజలకు అందుబాటులోకి సకాలంలో అందిస్తానని ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలెపు వెంకటరమణ హార్టికల్చర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ ముత్తయ్య

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను స్థానిక ఎస్ఐ ముత్తయ్య పరిశీలించి మాట్లాడారు. ముస్లిం సోదర సోదరీమ ణులకు పోలీస్ శాఖ తరపున ఎస్ఐ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లీం సోదరులంతా తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల నడుమ రంజాన్ జరుపుకోవాలని అన్నారు. రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలను కలగాలని ఎస్ఐ ఆకాంక్షిం చారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రజలందరూ సోదర భావంతో తమ పండుగలను శాంతి యుతంగా జరుపు కోవాలని ఎస్సై సూచించారు. ఆయన వెంట ఎఎస్ఐ రమేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యంలో కవులే కీలకం



**జనగామ, అక్షిత ప్రతినిధి:**


సమాజంలో నెలకొన్నసమస్యలపై కవులు తమ కవితల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలను జాగృతం చేస్తూ... ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడం... ద్వారా సమస్యల సాధకులుగా మారాలని ప్రముఖ కవి పోరెడ్డి రంగయ్య అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని... తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) జనగామ శాఖ జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాల లో నిర్వహించిన సామాజిక కవి సమ్మేళనం కవి పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగయ్య మాట్లాడుతూ... ఇలాంటి సామాజిక కవి సమ్మేళనాలు ఉపాధ్యాయ సంఘాలు పెట్టడం అభినందనీయమని... జనగామ గడ్డ కవిత్వాలకు, కవులకు పెట్టింది పేరని , అభ్యుదయ సాహిత్యం... జానపద సాహిత్యం... పౌరాణిక సాహిత్యాలు అనేకం ఈ ప్రాంత కవులనుండి వచ్చాయని అన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ... సమాజంలో నెలకొన్న సమస్యలను గుర్తించి... తమ కవితల ద్వారా ప్రజలలో, ప్రభుత్వాలలో ఆలోచనలు రేకెత్తించి , సమస్యలు సాధన అయ్యేలా కృషి చేయాలని , తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరినీ కదిలించింది కవులు ,కళాకారులు ,సాహిత్యమని అన్నారు. ఈ సామాజిక సమ్మేళనంలో 42 మంది కవులు వివిధ సామాజిక అంశాలను తీసుకుని చెప్పిన కవితలు ఆహుతులను అలరించాయి, ఆలోచింపజేశాయి. కవి సమ్మేళనం అనంతరం కవితాగానం చేసిన 42 మందిని ఉచిత రీతిన సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా గుండె కనకయ్య , లక్ష్మణ్ గౌడ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్ , జిల్లా కార్యదర్శులు కృష్ణమూర్తి , శ్రీహరి , యాదవ రెడ్డి , వివిధ మండలాల బాధ్యులు శ్రీనివాస్ , వనం నర్సింహులు , రాజమల్లు, నవీన్, దామోదర్ రెడ్డి తదితరులతో పాటు కొలిపాక బాలయ్య , పానుగంటి రామ్మూర్తి , సదానందం , శ్రీనివాస రావు ,శేషుకుమార్ , స్వరూప , ఉమాదేవి , మంజుల , రాజు , జైపాల్ రెడ్డి , నిమ్మ రామ్ రెడ్డి తదితర కవులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ద్వార 94కోట్ల ఆదాయం

## మేయర్ గుండు సుధారాణి

**వరంగల్, అక్షిత బ్యూరో**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు 25 శాతం రిబేట్ తో ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా సమారు 14 వేల పాట్లను క్రమబద్దీకరించి ఇప్పటివరకు బల్దియా దాదాపు రూ 94కోట్ల ఆదాయం సేకరించిందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పట్టణ ప్రణాళికా అధికారులు, సిబ్బంది సమష్టిగా సెలవు రోజుల్లోనూ కృషి చేసి ఈ లక్ష్యాన్ని సాధించడం పట్ల మేయర్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సోమవారం 25% రిబేట్ తో అనధికార ప్లాట్ల క్రమబద్ధీకరణకు సోమవారం చివరి రోజు అయినందున రంజాన్ పండుగ సెలవు ఉన్నప్పటికీ బల్దియా వ్యాప్తంగా పది కౌంటర్లను నిర్వహిస్తూ ప్రజల సందేహాలు నివృత్తి చేయడం వల్ల 94 కొట్ల రూపాయలు సేకరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**





ముస్లిం సోదరుల రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం చేర్యాల మండలంలోని ఆకునూరు, కాశ గుడిసెలు, తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు వారి సంప్రదాయ దుస్తులను ధరించి,సిర్ కుర్మాతో రంజాన్ పండుగను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవడం జరిగింది. కాశ గుడిసెల గ్రామ ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ గ్రామ ప్రజలందరూ కలిసి ఈ దర్గా లో నమాజ్ చేసి రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకోగా, ఆకునూరు గ్రామ మజీద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ముజీబ్ ఆధ్వర్యంలో చిన్న పెద్ద తేడా లేకుండా ముస్లిం సోదరులందరూ కలిసి ఈ దర్గా వద్దకు వెళ్లి భక్తిశ్రద్ధలతో నమాజ్ చేసిన అనంతరం అలై బలై తీసుకుంటూ ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్, హైమత్, జలీల్, మౌలానా, ఇమామ్, జహంగీర్, ఇర్షాద్, ఖలీల్, సద్దాం హుస్సేన్, అజ్మద్దీన్ మరియు షమీర్, కమల్, షరీఫ్, హుస్సేన్, ఇమామ్, బాబా, కరిముల్లా, సుభాన్, మదర్, ఫకీర్, జమీర్, ఖాసీం, పాల్గొన్నారు.

# రెండు వర్గాల మధ్య ఘర్షణ -ఇండ్లు, ద్విచక్ర వాహనాల ధ్వంసం

## పోలీసుల ఆధీనంలో కిష్టాపురం గ్రామం



**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం కిష్టపురం గ్రామంలో రెండు వర్గాల పంచాయతీ, గ్రామంలోని పెద్దలు రెండు వర్గాలుగా ఏర్పడి ఘర్షణ పడ్డ సంఘటన కిష్టాపురం గ్రామంలోని పదిమంది యువకులు రెండు వర్గాలుగా విడిపోయి ఘర్షణ పడుతుంటే గ్రామంలోని వ్యక్తి ఆ యువకులకు నచ్చజెప్పి ఎటు వాళ్లను అటు పంపించి తాను ఇంటికి వెళ్లడం జరిగింది. అయితే హుజూర్నగర్ లో ఏర్పాటు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు కిష్టాపురం గ్రామం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో గ్రామంలో ఘర్షణ జరిగిన విషయాన్ని తెలుసుకొని రెండు వర్గాలుగా ఏర్పడి కర్రలు, రాళ్లు విసురుకొని ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో 6 ఇండ్లు ధ్వంసం అవ్వగా, 5 ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి,15 మందికి గాయాలు అవ్వగా చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. ఈ ఘటన పై పోలీసు వారు గ్రామం లో పూర్తిస్థాయిలో శాంతి భద్రతల కొరకు కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి 30 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయమై చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డిని వివరణ కోరగా పూర్తిస్థాయిలో దర్యాప్తు అనంతరం ఇరు వర్గాలపై కేసు నమోదు చేస్తామని తెలియజేశారు.

# ముస్లింలకు ఈద్ ముబారక్



**మిర్యాలగూడ, మార్చి 31 అక్షిత ప్రతినిధి :**

ఈదుల్ ఫిత్ర్ (రంజాన్) వేడుకల్లో భాగంగా సోమవారం మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలోని ఈద్గా, మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ శివారులోనీ ఈద్గాలో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలకు బిఆర్ఎస్ నాయకులు, ఎన్బిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్లమోతు సిద్ధార్థ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మగ్దూం, మాజీ కౌన్సిలర్ ఎండి.ఇలియాస్, ఎండి. ఫయాజ్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్, పి.లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.




# ఆస్తి పన్ను వసూలులో మిర్యాలగూడ ప్రథమం

## మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి



**మిర్యాలగూడ, మార్చి 31 అక్షిత ప్రతినిధి :**

ఆస్తి పన్ను వసూలులో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ అగ్రస్థానంలో నిలిచిందని మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి సోమవారం సాయంత్రం విలేఖరులకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థికసంఘం నుండి అధిక నిధులు పొందే అవకాశం దక్కిందని ఆమె తెలిపారు. ఈ నెల 21నుండి ప్రారంభమైన ఆస్తిపన్ను స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సోమవారం సాయంత్రం వరకు రూ.3.51కోట్లు వసూలు చేశామని ఆమె తెలిపారు. ఇదంతా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఏం. నారాయణ్ అమిత్, మునిసిపల్ కమిషనర్ మార్గదర్శకత్వంలో సాధ్యమైందని తెలిపారు. లదీంతో ఈ ఏడాది సుమారు రూ. 11.32కోట్లు వసూలు చేశామని ఆమె తెలిపారు. ఆస్తిపన్నుపై వడ్డీ రాయితీ 90 శాతం ప్రభుత్వం ప్రకటించిన అనంతరం రూ.1.7కోట్లు వసూలు చేశామని ఆమె తెలిపారు. ఉగాది పండుగ, రంజాన్ పండుగ సెలవుల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఆదివారం 42 లక్షలు, సోమవారం రూ.11.49 లక్షలు వసూలు చేశామని ఆమె అన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించేందుకు ముందుకు రావాలని ఆమె కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**అక్షితన్యూస్, వేములపల్లి :**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన సోమవారం వేములపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం సంఘటనలు వివరాలు ఇలా ఉన్నాయి.. వేములపల్లి మండల కేంద్రంలోని హరిజనవాడకు చెందిన పుట్టల కృష్ణయ్య (49)సోమవారం మండల కేంద్రంలోని పాతఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో అద్దంకి నార్కట్ పల్లి రోడ్డు దాటుతుండగా మిర్యాలగూడ వైపు నుంచి నల్లగొండ వైపు అతి వేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. స్థానికులు గమనించి 108 సహాయంతో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

# హెచ్‌సిఎ, సన్‌రైజర్స్ వివాదం

## విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ క్రికెట్ సంఘం, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరుగుతున్న వివాదం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంప్లిమెంటరీ పాస్‌లు కోసం హెచ్‌సీఏ ఉన్నతాధికారులు ఎస్‌ఆర్‌హెచ్ ఫ్రాంఛైజీని బెదిరిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియాన్ని వదిలిపెట్టే అవకాశం ఉందని కొన్ని వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇకపోతే ఈ విషయంపై తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి పాసులు అడిగిన విషయంపై సీఎంఓ కార్యాలయం అధికారులు వివరాలు సేకరించారు. ఈ నేపథ్యంలో ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో ఐఈఆ బెదిరించిందో లేదో అనే అంశంపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించారు. ఈ అంశాన్ని విచారణ జరపాల్సిందిగా విజిలెన్స్ డిజి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసారు. అయితే, ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ హెచ్చరికలు చేసారు. ఐపీఎల్ టికెట్లు, పాస్‌ల కోసం హెచ్‌సీఏ వేధిస్తోందని ఎస్‌ఆర్‌హెచ్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఉచిత టికెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి ఎదురవుతున్న బెదిరింపుల నేపథ్యంలో తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్‌రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది.ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10శాతం కాంప్లిమెంటరీ టికెట్లు– కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థ్యం ఉన్న ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు– కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. కానీ, ఈ ఏడాది దాని సామర్థ్యం 30 మాత్రమే అని పేర్కొంటూ... అదనంగా మరో 20 టికెట్లు– కేటాయించాలని అడిగారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత మ్యాచ్ సందర్భంగా ఎఫ్–3 బాక్సుకు తాళాలు వేశారని తెలిపారు. ఈ వ్యవహారం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో హెచ్‌సీఏ తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి హెచ్‌సీఏకు ఒప్పందం ప్రకారం 10శాతం ఉచిత టిక్కెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో భాగంగా 50 టిక్కెట్ల సామర్థ్యం ఉన్న కార్పొరేట్ బాక్స్‌ను హెచ్‌సీఏకు కేటాయించారు. కానీ ఈ ఏడాది, ఆ బాక్స్ సామర్థ్యం 30కి తగ్గిందని చెప్పి, అదనంగా మరో 20 టిక్కెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ డిమాండ్ చేసింది. దీనిపై చర్చిద్దాం అని ఎస్‌ఆర్‌హెచ్ ప్రతినిధులు సూచించగా.. ఒక మ్యాచ్ సందర్భంగా హెచ్‌సీఏ అధికారులు వారి కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేశారు. చివరకు 20 టిక్కెట్లు ఇస్తేనే తాళం తీస్తామని హెచ్‌సీఏ ఒత్తిడి తెచ్చిందని ఆరోపణలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఎస్‌ఆర్‌హెచ్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావుకు లేఖ రాసినట్లు తెలుస్తోంది. ఈ లేఖలో గత రెండు సంవత్సరాలుగా హెచ్‌సీఏ పాసులు ఇచ్చినా సరే.. అదనంగా మరికొన్నిపాసులు ఇవ్వాలని వేధిస్తోందని ఆరోపించారు. ఉప్పల్ స్టేడియంలో ఆడడం ఇష్టం లేకుండా హెచ్‌సీఏ ప్రవర్తిస్తున్నట్లు అనిపిస్తోందని.. ఈ విషయాన్ని బీసీసీఐ, తెలంగాణ ప్రభుత్వం, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌తో చర్చించి మరొక హోమ్ గ్రౌండ్ కోసం ఆలోచించాల్సి రావొచ్చని పేర్కొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
www.aakshitha.com
సినిమా
CINEMA





# తల్లితో కలిసి సితార సందడి..

మహేష్ బాబు మూవీ మీద

## సితార ఆసక్తికర కామెంట్

సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రతల గారాల పట్టి సితార గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. సినిమాలలోకి రాకపోయిన కూడా సితార తన సోషల్ మీడియా ద్వారా ఫాలోయింగ్ పెంచుకుంది. ఇక అడపాదడపా యాడ్స్ లో కనిపిస్తూ మహేష్ ఫ్యాన్స్‌ని మంత్ర ముగ్ధులని చేస్తుంది.రీసెంట్‌గా మహేశ్ బాబు– కుమార్తె సితార తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఓ యాడ్ లో కలిసి నటించగా, ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.. వీళు తండ్రి, కూతురిలా లేరని అన్నాచెల్లెలిలా కనిపిస్తున్నారంటూ ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపించారు. అలాగే సితార స్క్రీన్ ప్రెజెన్స్, యాక్టింగ్ పై కూడా ప్రశంసలు జల్లు కురిపించారు.ఇక ఇటీవల మహేష్ బాబు.. రాజమౌళి షూటింగ్‌తో బిజీగా ఉండటంతో ఈ మధ్య బయట ఎక్కువగా నమ్రత, సితార కలిసి కనిపిస్తున్నారు. ఏ పార్టీకి వెళ్లినా, ఈవెంట్‌కు వెళ్లినా ఈ ఇద్దరే జంటగా కనిపిస్తూ సందడి చేస్తున్నారు. రీసెంట్‌గా సితార బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండే పీఎంజే జువెల్లర్స్ 40వ షోరూం ప్రారంభోత్సవం జరిగింది. పంజాగుట్టలో ఏర్పాటు చేసిన ఈ షోరూం ప్రారంభోత్సవంలో సితార, నమ్రత సందడి చేయడమే కాకుండా మీడియాతో ముచ్చటించారు.





# ఐపీఎల్ సీజన్.. రిస్క్ చేసి బాక్సాఫీస్ బరిలో నిలుస్తున్న ముగ్గురు బాలీవుడ్ హీరోలు

ప్రతి ఏడాది ఐపీఎల్ క్రికెట్ ప్రేమికులకి ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. ప్రతి రోజు కూడా ఏదో ఒక మ్యాచ్ జరుగుతూనే ఉంటుంది. కొన్ని మ్యాచ్‌లపై అయితే ప్రత్యేక దృష్టి ఉంటుంది. మూడు నెలల పాటు జరగనున్న ఈ ఐపీఎల్ మంచి మజా అందిస్తునడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఐపీఎల్ సీజన్ ప్రారంభం అయినప్పటి నుంచి బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌లో సినిమాల రిలీజ్ కాస్త తక్కువగానే ఉంటాయి. ఎందుకంటే ఆ సమయంలో చాలా మంది క్రికెట్ చూసేందుకే ఎక్కువగా ఆసక్తి చూపుతుంటారు. రిస్క్ చేసి తమ సినిమాలని రిలీజ్ చేస్తే లేని పోని సమస్యలు వస్తాయని కాస్త ఆలోచిస్తుంటారు.కాని ఇప్పుడు ముగ్గురు బాలీవుడ్ హీరోలు ఐపీఎల్‌కి ధీటుగా తమ మూవీస్‌ని రిలీజ్ చేసేందుకు సిద్ధమయ్యారు. రంజాన్ సందర్భంగా సల్మాన్ ఖాన్ తన 'సికందర్' సినిమాను విడుదల చేయబోతున్నాడు. మార్చి 30వ తారీకున విడుదల కాబోతున్న ఈ సినిమాకు తమిళ్ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వం వహించాడు. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాకపోతే ఐపీఎల్ నడుస్తున్న సమయంలో మూవీని తీసుకు రావడం అనేది కచ్చితంగా పెద్ద రిస్క్ అనే అభిప్రాయం కొందరిలో వ్యక్తం అవుతుంది. ఇక సల్మాన్ మాత్రమే కాకుండా అక్షయ్ కుమార్, సన్నీ డియోల్ సైతం ఐపీఎల్‌ను ఢీ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

# 'ఎల్2 ఎంపురాన్' వివాదం.. క్షమాపణలు చెప్పిన మోహన్‌లాల్

మలయాళీ సూపర్ స్టార్, నటుడు మోహన్‌లాల్ తన తాజా చిత్రం '%ా%2 ఎంపురాన్' సినిమాపై వచ్చిన వివాదంకు సంబంధించి క్షమాపణలు తెలిపాడు. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు గుజరాత్ అల్లర్లకు సంబంధించి ఒక వర్గాన్ని అవమానకరంగా చిత్రీకరించే విధంగా ఉన్నాయని విమర్శలు వచ్చాయి. దీంతో ఈ వివాదంపై ఇప్పటికే సెన్సార్ బోర్డ్ 17 కట్స్ చెప్పగా.. తాజాగా మోహన్‌లాల్ కూడా క్షమాపణలు తెలిపాడు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఎంపురాన్' చిత్రంలో కొన్ని రాజకీయ, సామాజిక అంశాలు చోటు చేసుకోవడంతో నాకు ప్రియమైన కొందరిని అవి నొప్పించాయి. ఒక నటుడిగా నా సినిమాలు ఏ రాజకీయ ఉద్యమాన్ని, భావజాలాన్ని లేదా మతాన్ని అవమానించకుండా జాగ్రత్త పడటం నా బాధ్యతగా భావిస్తాను.





# పొలిమేర బ్యూటీ కామాక్షి భాస్కర్ల చాలా బిజీ..

ఎన్ని సినిమాల్లో నటిస్తుందో తెలుసా..?

పొలిమేర ఫ్రాంఛైజీతో నటిగా సూపర్ క్రేజ్ సంపాదించుకుంది హైదరాబాదీ భామ కామాక్షి భాస్కర్ల విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్ యాక్టింగ్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది.గ్లామరస్ పాత్రలతోపాటు నటనకు ఆస్కారమున్న రోల్స్ చేసేందుకు రెడీ అంటోన్న ఈ భామ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది. ఈ బ్యూటీ ఖాతాలో మూడు సినిమాలున్నాయి. వీటిలో ఒకటి అల్లరి నరేశ్‌తో కలిసి 12%ూ% రైల్వే కాలనీ సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోంది.కాగా నవీన్ చంద్రతో కూడా సినిమా చేస్తుండగా.. ఇటీవలే సినిమా పూర్తయింది. కాగా ఈ బ్యూటీ మరోసారి ప్రేక్షకులను థ్రిల్ కలిగించే పొలిమేర మూడో పార్ట్‌లో కూడా నటిస్తోంది. ఈ మూవీ త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది.

# ఎస్సీ సెల్ మండల అధ్యక్షున్నీ పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య ముత్యం హాస్పిటల్ లో కిడ్నీ స్టోన్ ఆపరేషన్ జరగగా సోమవారం రాయపర్తి మండల కాంగ్రెస్ నాయకులు హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి వైద్యులను ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు ఉల్లెంగుల యాదగిరి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగుల నరసయ్య, గబ్బెట బాబు, బీరం వెంకట్ రెడ్డి, చెవ్వ కాశీనాథం, మైలారం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కేంద్రంలో పవిత్ర రంజాన్ వేడుకలు





చేర్యాల, అక్షిత ప్రతినిధి:

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపల్ పట్టణ కేంద్రంలో ముస్లిం సోదరులు నెల రోజులు కఠిన ఉపవాస దీక్షల అనంతరం నిర్వహించుకునే రంజాన్ పండుగకు స్థానిక ఈద్గా వద్ద మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అల్లా ను వేడుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఖాజా తో పాటు పలువురు ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా సిద్దిపేట జిల్లా సిపి ఆదేశాల మేరకు ఈ దర్గా వద్ద చేర్యాల సిఐ ఎల్ శ్రీను పోలీస్ ప్రతిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ మసీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముఖిమ్, కార్యదర్శి మొహమ్మద్ ఆదిల్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ బబ్లు ఎజాజ్, కమిటీ సభ్యులు మొహమ్మద్ సలీం పాషా,తాహెర్, హనీఫ్, ఫయీమ్, ఖురేషి, తదితరులు ఉన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



## - ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన

## - చండూర్ మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు

చండూర్, అక్షిత న్యూస్:

చండూర్ మున్సిపాలిటీ పట్టణ ఈద్గాలో రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ అలాయ్ బలేయ్ చేస్తూ కులమతములకు అతీతంగా చండూర్ మున్సిపాలిటీ పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో బాగుండాలని కోరుకుంటూ ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, గండూరి జనార్దన్, ముస్లిం మత పెద్దలు మొలిసాబ్ ముజహిద్ , ఖమ్రూ, ఖలీల్, సాధక్, హైమద్, జావీద్,నిరంజన్ అలీ,ఎజస్, వహీద్, ముజ్జు, జమీల్, లతీఫ్,రాజీద్దీన్, గౌస్, రహీం బాబా, కరంట్ శేరిఫ్, జన్ను,సమీర్,ముజిబ్, బషీర్, వాసిం, సజ్జు, నాసర్, జాఫర్,అలిం, గౌస్, అఖిల్, ఇమ్రాన్,అజిమ్,అదిల్,సర్వర్,ఫెరోజ్, జావీద్, జబ్బార్, సత్తార్, బాబుల్, హాశం యువత తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు





మిర్యాలగూడ, మార్చి 31 అక్షిత ప్రతినిధి :

రంజాన్ పండుగ పర్వదిన సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలోని ఈద్గా అవంతిపురం గ్రామ శివారులోనీ ఈద్గా వద్ద ఈద్ ఉల్ ఫితర్ పండుగలో బాగంగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ముస్లింలతో కలసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ముస్లింలను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, నాయకులు చిరుమరి కృష్ణయ్య, సయ్యద్ మహబూబ్ అలీ, మాజీ కౌన్సిలర్లు ఎండి.జాని, జలంధర్ రెడ్డి, జి.జానకిరామ్ రెడ్డి, ఎండి.మోయిజ్, ఎండి ఆరిఫ్, షేక్ అబ్దుల్లా, ఉబ్బపల్లి కాశయ్య, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# యువత ఉపాధికి రాజీవ్ యువ వికాసం



## 9 వేల కోట్లతో స్వయం ఉపాధి

## -ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరణ పొడగింపు

## -వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు



చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని, నిరుద్యోగులకు సేవ చేసే భాగ్యం ఈ పథకం ద్వారా అధికారులకు కలుగుతుందని డిప్యూటీ సీఎం సూచించారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకునేందుకు యువత కష్టపడ్డారు. చిన్న పొరపాటు వచ్చిన అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ అన్ని వర్గాల గురించి ఆలోచించి మొదటిసారి చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఇది అన్నారు. గతంలో మంజూరీ అయినా చివరి వరకు నిధులు విడుదల చేయలేదని అన్నారు. ధరఖాస్తుధారులు ఎంపీడీఓ కార్యాలయాలు, మునిసిపాలిటీలో నేరుగా ధరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మంత్రులు జిల్లాలకు వచ్చినప్పుడు పథకానికి సంబంధించిన ప్రగతి సమాచారం అందించి వారి నుంచి సలహాలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేలకు పథకానికి సంబందించిన పూర్తి సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

## కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం

## విద్యార్థుల పోరాటం అభినందనీయం

## భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్, అక్షిత న్యూస్:

హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్‌సీయూ భూములపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు స్పందించాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని కెటిఆర్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరపున పార్టీ తరఫున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ–విద్యార్థులపైన, యూనివర్సిటీ– భూములపైన రాజకీయం చేస్తున్నది? వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత

దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ–, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ– చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటు–ంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు– చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది. 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ, ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ.30వేలకోట్లు– సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాను ప్రజలు నిర్ణయిస్తారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 1 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## సూర్యాపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు



వార్త 8లో

# మతసామరస్యానికి చిహ్నం నల్గొండ

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



వార్త 2లో



## రంజాన్ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

వార్త 8లో



## మరోసారి మానవత్వం చాటుకున్న పల్లా కిరణ్

వార్త 8లో

## ఖమ్మం గొల్లగూడెం ఈద్గా లో నమాజ్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పవిత్ర రంజాన్ మాసం ఈద్-ఉల్-ఫితర్ పండుగ సందర్భంగా ఖమ్మం నగరం గొల్లగూడెం లోని ఈద్గా లో ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రావు ఆ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి మైనార్టీ నాయకులు అశ్రిఫ్ కరీం పలువురు కాంగ్రెస్ నాయ కులు పాల్గొన్నారు.



## విద్యార్థుల బంగారు బాటకు టర్నింగ్ పాయింట్ జిల్లా కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవార ం నర్సంపేటలోని ద్వారకా పేటలో ఉన్న మై నారిటీ గురుకుల పాఠశాల (బాలికలు) ను సందర్శించారు. ఈ సందర్శనలో పదవ తరగతి విద్యార్థుల తో ఇట్రాక్ట్ అయ్యారు. ప దవ తరగతి పరీక్షలు బాగా రాసి పాస్ అ వ్వాలని సూచించారు. పదవతరగతి పాస్ అ య్యాక విద్యార్థులు ఏ కోర్సు తీసుకుంటా రు అనే దానిపైన విద్యార్థులతో సంభాషించా రు. 10వ తరగతి అనేది విద్యార్థిని విద్యార్థి నులకు బంగారు భవిష్యత్ కి టర్నింగ్ పా యింట్ అని వారు అన్నారు. అనంతరం కి చెన్, స్టార్ రూమ్ ను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్ ను అస్తవ్యస్తంగా అపరిశుభ్రం గా ఉండటాన్ని చూసి అసహనం వ్యక్తం చే శారు. ప్రతి నిత్యం శుభ్రంగా ఉండేలా చూ డాలని హాస్టల్ వార్డెన్ ను ఆదేశించారు. ఈ సందర్శనలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి ఎమ్మార్వో రాజేష్ ఉన్నారు.





## డిప్యూటీ సీఎం మల్లు భట్టి ని మర్యాదపూర్వకంగా కలిసిన బోయిన వేణు

వార్త 8లో

# మతసామరస్యానికి చిహ్నాం నల్గొండ

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రార్థనలు జరిపిన ముస్లింలతో కిలిసిన అనంతరం జిల్లాలోని ముస్లిం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ముస్లింల పాత్ర మరువలేనిదని అన్నారు. దేశాభివృద్ధికి ఎంతోమంది ముస్లింలు కృషి చేశారని, అందులో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, సైంటిస్ట్ గా చేసిన సేవలు మరువలేనివని అన్నారు .నల్గొండ జిల్లా మతసామరస్యానికి పేరని, హిందూ ముస్లింలు అందరూ కలిసి నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేసుకొనేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. నల్గొండలో శాంతిభద్రతలు బాగుండాలని, హిందూ, ముస్లింలు అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. నల్గొండ పట్టణంలోని దర్గాలు ఈద్గాల అభివృద్ధికి తాను గత 25 సంవత్సరాల నుండి కృషి చేస్తున్నానని తెలిపారు. ఇక్కడి ఈద్గా తెలంగాణలోనే అతిపెద్ద ఈద్గా అన్నారు. ఇటీవల నల్గొండలో నిర్వహించిన ఇస్తేమాలో సుమారు 40,50 వేల మంది పాల్గొన్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీరు, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా లతీఫ్ సాబ్ దర్గా కు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు ,ఇతర ఉత్సవాల సందర్భంగా లక్షల మంది వస్తారని, పెద్దవారు, ముసలివారు గుట్ట ఎక్కలేరని, దీన్ని దృష్టిలో ఉంచుకొని లతీఫ్ సాబ్ దర్గాకు 100 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్ నిర్మిస్తున్నామని , టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. లతీఫ్ షాప్ గుట్ట నుండి బ్రహ్మంగారి గుట్ట వరకు రోప్ వే నిర్మిస్తున్నామని, బ్రహ్మంగారి గుట్టకు కూడా వేరే ఘాట్ రోడ్ వేయిస్తున్నామని, 500 కోట్లతో కొత్త బైపాస్ రోడ్ టెండర్లు వేయడం జరిగిందని, వారం రోజుల్లో పనులు మొదలవుతున్నాయన్నారు. నల్గొండలో ముస్లింల సంక్షేమం, అభివృద్ధిలో భాగంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ, మెడికల్ కళాశాల, కలెక్టరేట్ తదితర ప్రభుత్వ సంస్థలలో ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ పద్ధతిపై అర్హులైన ముస్లిం అభ్యర్థులను నింపేందుకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేలా జిల్లా కలెక్టర్ కు ఇదివరకే ఆదేశించడం జరిగిందని ఆయన వెల్లడించారు. దీంతోపాటు పేద ముస్లింలకు ఇండ్లు కట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్గొండ పట్టణం సమీపంలో పేదవారికి ఇండ్ల నిర్మాణానికి భూమిని గుర్తించడం జరిగిందని, ప్లాట్లు లేని వారికి ప్లాట్లు ఇచ్చి ఐదు లక్షల రూపాయలతో ఇల్లు కట్టిస్తామని, ప్లాట్లు ఉంటే నేరుగా ఇల్లు కట్టించడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ జిల్లాలో హిందూ, ముస్లింలందరూ సోదర భావంతో ఉండాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.





# మల్లన్న స్వామిని దర్శించుకున్న స్టేట్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్




**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామిని స్టేట్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అవినాష్ రెడ్డి కుటుంబ సభ్యులతో వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ వర్గాలు వారికి శేష వస్త్రములు స్వామివారి ప్రసాదం అందించారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ ఈస్ట్ జోన్ కమిటీ సభ్యులు గా పసుమర్తి శ్రీనివాస్ నియామకం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీ అభివృద్ధి కోసం ఈస్ట్ జోన్ కమిటీ సభ్యులను నియామకం చేసినట్లు తెలంగాణ ఇంచార్జి దిలీప్ పాండే ఆదేశాలు తో తెలంగాణ కన్వీనర్ దిద్ది సుధాకర్ ఒక ప్రకటన తెలియజేసారు. ఈస్ట్ జోన్ లోని జిల్లాలు జయశంకర్ భూపాలపల్లి వరంగల్ రూరల్ వరంగల్ అర్బన్ ములుగు భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం మహబూబాబాద్ ఈస్ట్ జోన్ కమిటీ సభ్యులు గా పసుమర్తి శ్రీనివాస్ స్వర్ణ సుబ్బారావు చర్ప పాపారావు నాగుల అరవింద్ కిరణ్ రామకృష్ణ గుత్తా నాగేశ్వర్ రావును నియమించారు. జోన్ కమిటీలో స్థానం కల్పించినందుకు తెలంగాణ ఇంచార్జ్ దిలిప్ పాండే తెలంగాణ కన్వినర్ దిద్ది సుధాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పసుమర్తి శ్రీనివాస్.

# పిపిసి చైర్మన్ గా అందే విజయ్ కుమార్

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలంలో పిపిసి (ఇండియా మిషన్ ఆస్తుల పరిరక్షణ కమిటీ) ఎన్నికలు సోమవారం నిర్వహించగా, ఇండియా మిషన్ చేర్యాల పాస్టర్స్ ఫీల్డ్ అధ్యక్షులు టి. డేవిడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయా గ్రామాల నుండి సుమారు 40 మంది పాస్టర్స్ సంఘ పెద్దలు పాల్గొని, 25 మంది సభ్యులతో అందే విజయ్ కుమార్ ను (ఇండియా మిషన్ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్) గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్ అందే విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇకనుండి ఎవరైనా కమిటీకి తెలియకుండా ఆస్తులను అమ్మడం లాంటివి చేసినా చట్ట రిత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్లు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా వెల్జాల్‌లో రంజాన్ ప్రార్థనలు

## ఈద్గాకు తరలివచ్చిన ముస్లిం సోదరులు



**కల్వకుర్తి,అక్షిత ప్రతినిధి :**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో రంజాన్ పండుగను ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు తరలివచ్చారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకుని ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎం.ఏ.సయిద్, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు ముజి బుర్ రహ్మాన్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, గ్రామ పెద్దలు ఎండి సమద్, బాబర్, రజాఖ ఆలీ, ఎం.డి ఖయ్యూం, సదక్ ఆలీ, నయుం, యూసుఫ్, హయ్యూం, ఆరిఫ్, గులాం హుస్సేన్, రషీద్, ఖయ్యూం, అహ్మద్, రఫిక్, ఇమ్రాన్, ఆలిం బాబా, జాఫర్, మోహిన్, సలీం, ఖలీమ్,రహీం, సందాని, గౌస్, మైను, రిజ్వాన్, జాఫర్ అలీ, జావిద్,తాలిబ్,సమీ,బారి, ముజీబ్ , ఆఫ్తాబ్, సోహెల్, గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడలో రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు కాంగ్రెస్ పార్టీ పట్టణ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్.కె అలీ భాయ్ నివాసంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు వారి కుటుంబానికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఆవుదొడ్డి ధన మూర్తి  మోహన్ రావు పాల్గొన్నారు.

# మహా శత చండీయాగం కరపత్రం ఆవిష్కరణ



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

లోక కల్యాణం కోసం రుద్ర సహిత శత చ%శీ%డీ యాగం, చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో శ్రీ భవానీ రుద్రేశ్వర ఆలయంలో సోమవారం మహా శత చండీయాగం కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాక్ చైర్మన్ బెరబట్ల చక్రధర్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో ని అన్ని గ్రామాల్లో సస్య శ్యామల%శీ% కావాలని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, మంచి వుద్దేశం తో ఈ యాగం నిర్వహించడం జరుగుతుందని, ఈనెల ఏప్రిల్ 26 నుంచి 30 వరకు యాగం నిర్వహించాలని వేద పండితులు నిర్ణయం తీసుకున్నార ని ఆయన తెలిపారు. అనంతరం భైరవబట్ల కుటుంబ సభ్యులు మరియు నాగిళ్ల శ్రీరామ శర్మ, హరి కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి భైరవభట్ల చక్రధరి ఆధ్వర్యంలో మహాశయుత చండీయాగం కరపత్రాన్ని ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, గ్రామ నాయకులు ఉల్లెంగల ఏకానందం నంద%శీ%, వెలుగల రఘువీర్, పాల బాలరాజు, బోయిని రాజు, జంబుల వెంకటరెడ్డి, స్వర్గం ఉపేందర్, పల్లె కనకయ్య, పోరండ్ల వెంకటేష్, కె. శ్రీనివాస్, అందే నాని , టి యాదయ్య, తోకల ఉమారాణి, తాటికొండ రాములు, సందబోయిన వెంకటేష్, భూమని బాలరాజు, బీర రాములు, మరియు పల్లె కృష్ణ, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# హమీద్ పటేల్ కు రంజాన్ శుభాకాంక్షల వెల్లువ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ప్రముఖ మైనారిటీ రాజకీయ నాయకులు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఆయన నివాసం లో రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ ని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , సీనియర్ నాయకులు రాజు యాదవ్ , చింతల రాజు యాదవ్ , స్థానిక నాయకులు కలసి రంజాన్  పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు పుష్ప గుచ్చాన్నీ అందించారు.

# సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్

**వరంగల్ అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లానర్సంపేట మండలం గురిజాల గ్రామంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్  సత్యశారద తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా  చేపట్టిన ఈ పథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు. నియోజకవర్గంలో 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు  ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకాన్ని ప్రారంభించడం వలనకేవలం నియోజక వర్గంలో నెలకు దాదాపు 9 కోట్ల 45 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ  తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి  దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం ద్వారా అరులైన నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సింది జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి,ఆర్డీవో  ఉమారాణి,నర్సంపేట  తహసిల్దార్  రాజేష్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో ఈద్గా వద్ద రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిఆర్ఎస్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు





# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత..





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ పురపాలక పరిధి మల్లంపేట్ లో సోమవారం రంజాన్ పండగ సందర్భంగా దర్గాలోని వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా దర్గాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. అంతరం ఆయన మాట్లాడుతూ మానవాళి హితాన్నీ ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినాన్నీ అత్యంత భక్తి ప్రవత్తులతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, శామీర్ పేట్ హనుమంత్ రావు మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, మరియు నాయకులు ఉస్మాన్, జాకీర్, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు..

# మేడ్చల్ పురపాలకలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు..

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్...



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

మేడ్చల్ పురపాలక పరది మేడ్చల్ పట్టణంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద,మసీద్ ల వద్ద ప్రార్థనలు జరిగాయి.దీనికి ఈ ప్రాంతంలోని ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మేడ్చల్ పురపాలక కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పాల్గొని మైనారిటీ శ్రేణులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ ముస్లింలు పవిత్ర రంజాన్ మాసమంతా ముస్లిం సోదర,సోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర దీక్షలు చేసి,చివర రోజైన నేడు రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు.మత సామరస్యానికి,భక్తి భావానికి ప్రతీకైన రంజాన్ మనలో క్రమశిక్షణ,దాతృత్వం,సోదర భావాన్ని పెంపొందించి కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ,రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని.అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా. కోరుతున్నాఅన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మైనారిటీ నాయకులు మహమ్మద్ సయ్యద్ లాయక్ ఆలీ,పాషా,షేక్ ఇబ్రహీం,సయ్యద్ అఖిల్ మహమ్మద్ షాకీర్ జావీద్,హ రంజు ఆమీర్ సల్మాన్ సమీర్ అర్షద్ గోరు అన్ను అఫిజ్ ముస్లిం నాయకులు యువకులు పాల్గొన్నారు...

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై పోలీసుల దాడి అప్రాజస్వామికం

## యూనివర్సిటీ భూముల వేలాన్ని వెంటనే ఆపాలి

## ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి వేలాన్ని ఆపాలని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల దాడి అప్రజాస్వామికమని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ తెలిపారు. పరిపాలన నడపడానికి డబ్బులు సరిపోవడం లేదని విద్యార్డులు చదువుకునే యూనివర్సిటీల భూములను వేలం వేయడం హేయమైన చర్య అని దీన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. వందలాది బుడోజర్లతో పచ్చని అడవిని నాశనంచేసి కార్పొరేట్లకు కట్టబెడితే విద్యార్థులు ఊరుకోరని అన్నారు.ఓవైపు తెలంగాణ రాష్ట్రానికి ఉద్యమ కేంద్రమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థుల నిరసన కార్యక్రమాలకు అనుమతించకుండా మరోవైపు సెంట్రల్ యూనివర్సిటీలో భూములను అమ్మడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని. ఆ%తీబ% గ్యారంటీ లతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం అని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ సర్కార్ ప్రజాస్వామ్యతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై కిరాతకంగా దాడి చేసి పోలీసులను ప్రయోగించడం సరైంది కాదని వెంటనే భూముల వేలాన్ని ఆపాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మేకల శివకుమార్, అజయ్ బత్తిని సందీప్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య విషయంలో విచారణ ఏం జరుగుతుంది...?

## -ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా పీటర్ నాయక్ లకావత్ ఏపీ సీఎంకు ట్వీట్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సీఎం చంద్రబాబు నాయుడుకు ట్వీట్ చేస్తూ పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యపై రెండు రాష్ట్రాల్లో ఉన్నా క్రైస్తవ సమాజానికి పలు అనుమానాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న దానిపై స్పందిస్తూ విచారణ వేగవంతం చేయాలని ఒకవేళ ఇక్కడ జాప్యం జరుగుతే ఈ కేసును వెంటనే సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని డా.పీటర్ నాయక్ అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ సమాజం ఇప్పటికే బాధల్లో ఉంటే కొందరు కేసును తప్పుదోవపట్టించడానికి రకరకాలుగా ఇతర కమ్యూనిటీ నుండి రెచ్చగొడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇది చాలా సునీతమైన విషయం శాంతిభద్రతలకు విఘతం కలిగించకుండా



తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన ప్రతిపక్షంలో ఉన్నా కేటీఆర్ లాంటి ప్రజాప్రతినిధులు స్పందించాలని క్రైస్తవ సమాజం కోరుతోంది. కేసును తప్పుదొవపట్టిస్తున్నారని క్రైస్తవ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దయచేసి ఎటువంటి పక్షపాతం లేకుండా దర్యాప్తు నిర్వహించాలి మరియు పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసులో మొత్తం క్రైస్తవ సమాజానికి వారి కుటుంబ సభ్యులకు న్యాయం జరగాలని డా. పీటర్ నాయక్ లకావత్ వారిని కోరారు.గత ఐదు రోజులుగా రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న ప్రతిదాన్ని మేము క్షుణంగా గమనిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్ వ్యతిరేక మహా ధర్నా లో పాల్గొన్న అడ్వకేట్ సాదిక్ షేక్

## -సమ్మాన్ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖాలీద్ సైఫుల్లా రెహ్మాని జనరల్ సెక్రటరీ మౌలానా ఫజ్లూర్ రహీం ముజద్దిది అధ్యక్షతన కేంద్ర బిజేపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్ 2024 కి వ్యతిరేకంగా విజయవాడ ధర్నా చౌక్ లో మహా ధర్నా నిరసన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అడ్వకేట్ సాదిక్ షేక్ మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్ ను ప్రవేశ పెట్టడం బిల్ పై జేపీసీ కమిటీ ని వేయడం కమిటీ రిపోర్ట్ రాజ్య సభ లో పాస్ అవడం మనందరికీ తెలిసిందే. కేంద్ర బిజేపి ప్రభుత్వం ఎన్డీఏ భాగస్వాములు గా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు బీహార్ ముఖ్య మంత్రి నితీశ్ కుమార్ చిరాగ్ పాశ్వాన్ తదితరుల మద్దతు తో బిల్ పాస్ చేసే కార్యాచరణ లో భాగం కాకూడదని ముస్లిం పర్సనల్ లా సభ లో కోరడం జరిగింది. బిల్లు ని వ్యతిరేకించాలని మద్దతు ఇవ్వకుండా వారి సెక్యులర్ భావజాలాన్ని చాటాలని ముస్లిం మైనార్టీలకు అండగా నిలవాలని సాదిక్ షేక్ కోరారు.వక్ఫ్ చట్ట సవరణ బిల్ వల్ల వక్ఫ్ ఆస్తుల ఉనికికే ప్రమాదం పొంచి ఉంది. ఆస్తులను కాపాడుతామని కొత్త చట్టాల ద్వారా మభ్య పెడుతూ ఇటు కార్పొరేట్ శక్తులకు ఆస్తులను ధారాదత్తం చేయడానికి హిందుత్వ వాదులను సంతోష పర్చడానికే బిల్లు ను బలవంతంగా రుద్దడం జరుగుతుందని అడ్వకేట్ సాదిక్ అభిప్రాయం వ్యక్తపరిచారు. వక్ఫ్ బై యూజర్ ను విచ్ఛిన్నం చేయడం ద్వారా 50 శాతం ఆస్తులు బోర్డు కోల్పోతుంది అని ఇద్దరు ముస్లిమేతర మెంబర్లను వక్ఫ్ బోర్డు లో సభ్యులుగా చేర్చడం సర్వే కమిషన్ లో కలెక్టర్ లకు అపరిమిత అధికారాలు కల్పించడ లిమిటేశన్ ఆక్ట్ తదితర సవరణలు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14, 25, 26 ల ధిక్కరణ క్రిందకి వస్తుంది అని సాదిక్ షేక్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో బిల్లు ను స్వీకరించేది లేదని బడ్జెట్ సెషన్ లో బిజెపి బిల్లు నీ పాస్ చేయడానికి అవలంబిస్తున్న తీరుని బట్టి నిరసనలను తీవ్రతరం చేస్తామని సాదిక్ షేక్ తెలిపారు. %వా%సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి మరియు న్యాయ్ సమ్మాన్ ఎన్జీవో సంస్థ ద్వారా వక్ఫ్ చట్ట సవరణ బిల్







ప్రమాదాల గురించి ముస్లిం సమాజాన్ని చైతన్య పర్చడానికి అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం అని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్ పేర్కొన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం జుమ్మతుల్ విదా నమాజులో నల్ల రిబ్బన్ లు ధరించి ఎన్నో కోట్ల మంది ముస్లిం సోదరులు వక్ఫ్ చట్ట సవరణ బిల్ కి వ్యతిరేకంగా నిరసన ఉద్యమంలో పాల్గొనీ విజయవంతం చేశారని అలాగే రంజాన్ పండుగ పర్వ దినాన ఈద్ నమాజ్ లో కూడా నల్ల రిబ్బన్ లు ధరించి నిరసనలు తెల్పాలనీ సాదిక్ షేక్ పిలుపునిచ్చారు. విజయవాడ ధర్నా చౌక్ లో జరిగిన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మహా ధర్నా నిరసన కార్యక్రమం లో అన్ని జమాతుల పెద్దలు ముస్లిం ప్రజా సంఘాల నాయకులు వివిధ పార్టీల వక్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రతి ఒక్కరికీ పేరు పేరునా సమ్మాన్ ఎన్జీవో తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తు లో ఇలానే ఐక్యంగా పోరాటం చేసి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కు దళితులు మైనారిటీల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ముందుకు రావాలని అడ్వకేట్ సాదిక్ షేక్ కోరారు.

# ఎంపీ వద్దిరాజుకు టియుడబ్ల్యుజె (ఐజెయు) సన్మానం

## జర్నలిస్టుల రైల్వేపాస్ లపై రాజ్యసభలో గళం విప్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు

**ఖమ్మం, అక్షిత బ్యూరో :**

జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పున:రుద్ధరణపై ఇటీవల రాజ్యసభలో గళం విప్పడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రితో చర్చలు జరిపి 50శాతం రాయితీని తిరిగి కొనసాగించేవిధంగా క్రషి చేస్తున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను సోమవారం ఖమ్మం నగరంలోని ఆయన స్వగ్రహంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ముఖ్య నేతలు కలిసి క్రతజ్ఞతలు తెలిపి మెమోంటోతో సత్కరించారు.కరోనాకు ముందు దేశవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టులకు రైల్వే ఛార్జీలో యాభై శాతం రాయితీ సౌకర్యం ఉండేది. కరోనా అనంతరం ఈ రాయితీని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి రైల్వే పాస్ ల జారీ చేయడాన్ని కూడా నిలిపివేశారు. ఈవిషయంపై టియుడబ్ల్యుజె (ఐజెయు) పలు మార్లు ఎం పి వద్దిరాజు ను కలిసి విన్నవించడం జరిగింది. దీనికి స్పందించిన వద్దిరాజు ఇటీవల రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చారు. రాజ్యసభలో ప్రస్తావించడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆశ్వీని కుమార్ తో ప్రత్యేకంగా భేటి అయ్యి జర్నలిస్టుల రైల్వే రాయితీ గురించి ప్రత్యేకంగా వివరించి చెప్పారు.రైల్వేలో ప్రయాణించే వారందరికి టిక్కెట్ ధరలో 50శాతం తగ్గించి అందిస్తున్నామని మంత్రి వివరించగా జర్నలిస్టులకు ఆ యాభై శాతంలో మరో 50శాతం రాయితీ కల్పించాలని వద్దిరాజు విపులంగా వివరించగా దానికి కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తం చేశారు.ఈ రాయితీ సౌకర్యాన్ని పున:రుద్ధరించేంత వరకు కేంద్రంపై వత్తిడి తీసుకొస్తానని ఈ సందర్బంగా వద్దిరాజు జర్నలిస్టులకు వివరించారు. రైల్వే సౌకర్యంతో పాటు జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చినా తాను ముందు ఉంటానని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం తాము కూడా



క్రషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణు గోపాలరావు, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జ్ ,జిల్లా నాయకులు నల్లజాల వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్,నగర కమిటి అధ్యక్షులు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# దానధర్మాలకు ప్రతీకగా రంజాన్ మాసం

## రంజాన్ కి 1500 మంది పేదలకు 20 నుండి 30 లక్షల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశాం... మౌలానా అహ్మద్ నద్వి

**కోదాడ అక్షిత ప్రతినిధి**



దానధర్మాలకు ప్రతీక రంజాన్ మాసం అని బాబు చారిటీ ట్రస్ట్ బాధ్యులు మౌలానా అహ్మద్ నద్వి అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఈద్గాలో ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం 30 రోజులు కోదాడ పట్టణంలో 1500 మంది పేదలకు 20 నుండి 30 లక్షల విలువగల పది రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు ప్రతి ఏడాది నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలిపారు. పేదలకు సహాయం చేయడంతోనే తృప్తి కలుగుతుందన్నారు.





# ఆత్మహత్యల ఆలోచనలు వద్దు!

## నిశ్శబ్దంగా మృత్యువుతో పోరాడుతున్న యువత

### మద్యం, మాదక ద్రవ్యాలు, ఆర్థిక భారాలు, బెట్టింగ్, కుటుంబ విభేదాల వల్ల పెరుగుతున్న ఆత్మహత్యలు...

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

ప్రతి ఉదయం మనం వార్తాపత్రికలు తెరిచినప్పుడల్లా ఎక్కడో ఓ యువకుడు, యువతి ఆత్మహత్య చేసుకున్న వార్త కంటపడుతుంది. కొన్ని క్షణాలపాటు ఆ వార్త మనల్ని కదిలించినా, కొద్ది సేపటికి మర్చిపోతాం. యువత కలల ప్రపంచాన్ని ఊహించుకుంటూ ఎదుగుతున్నారు. కానీ వారి లోపల నడుస్తున్న మానసిక పోరాటాన్ని ఎవ్వరూ గమనించటం లేదు. కుటుంబ సభ్యులతో నవ్వుతూ మాట్లాడినా, స్నేహితులతో సరదాగా గడిపినా, లోపల మాత్రం తీవ్ర ఒత్తిడిని అనుభవిస్తూ ఒక్కసారిగా తుది నిర్ణయాలు తీసుకుంటున్నారు. నిత్యం ఒత్తిడితో ఉండే యువత మనస్తత్వాన్ని మనం అర్థం చేసుకోకపోతే, వారి భవిష్యత్తును కాపాడలేం. మనం రోజూ వార్తల్లో చదివే ఆత్మహత్య ఘటనలు కేవలం ఒక న్యూస్ కాదుబీ అవి ఒక తల్లిదండ్రిని మరియు పిల్లల కోరికలు, అచీవ్‌మెంట్స్ అన్నింటిన ఒక్కసారిగా నాశనమయ్యేలా చేసే విషాద సంఘటనలు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్.సి.అర్.బి) అధ్యయనాల ప్రకారం భారత్‌లో ప్రతి గంటకు 35 మంది యువతీయువకులు ఆత్మహత్య చేసుకుంటున్నారు, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) నివేదికల ప్రకారం, 18-29 సంవత్సరాల వయస్సు గల యువతలో మరణానికి ప్రధాన కారణాల్లో ఆత్మహత్య రెండవ స్థానంలో ఉంది. అయితే, యువతను ఈ దారిలోకి నెడుతున్న అంశాలను మనం విశ్లేషించాలి. భారతదేశ యువతను మానసికంగా కుంగదీస్తున్న ప్రధాన సమస్య ఆర్థిక ఒత్తిడి. చదువుకోవడానికి తీసుకున్న విద్యా రుణాలు, నిరుద్యోగ భయం, కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాల్సిన బాధ్యత %-% ఇవన్నీ యువతను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ప్రత్యేకించి ఇంజినీరింగ్, మెడికల్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన కోర్సుల ట్యూషన్ ఫీజులు సామాన్య కుటుంబాలకు మించిన భారం అవుతున్నాయి. ఉదాహరణకు, ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఏం.బి.బి.ఎస్ కోర్సు ఫీజు రూ. 50 లక్షల నుంచి 1.25 కోట్లు వరకు ఉంటోంది. మధ్య తరగతి కుటుంబాలకి ఇంత భారీ భారం మోస్తూ చదవడం ఓ ఛాలెంజ్‌గా మారుతుంది. ఎన్.సి.అర్.బి గణాంకాల ప్రకారం, గత ఏడాది ఆత్మహత్యలు చేసుకున్న యువతలో 30శాతం మంది ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రాణాలు కోల్పోయారు. అమెరికాలో 45 మిలియన్ మంది విద్యార్థులు విద్యా రుణాల బారిన పడగా, భారత్‌లోనూ అదే పరిస్థితి. యువతపై కుటుంబ సభ్యులు అంచనాలను పెంచడం, వారిపై అధిక ఒత్తిడిని పెంచడం కూడా వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును కేవలం మార్కుల, జీతాల పరంగా మాత్రమే అంచనా వేస్తే, వారి భావోద్వేగాలను అర్థం చేసుకోలేకపోతే, పిల్లలు ఒంటరితనంలో మునిగిపోవటంతో పాటు, విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐ.బి.ఏ) నివేదిక ప్రకారం, 2023 నాటికి భారతదేశంలో విద్యార్థులపై రూ. 1.5 లక్షల కోట్లు విద్యా రుణ భారం ఉంది. విద్యార్థులు చదువు పూర్తి చేసిన తరువాత తగినంత ఆదాయ వనరులు లేకపోవడం, ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉండటం, రుణాన్ని తిరిగి చెల్లించలేని స్థితిలో ఉండటం %-% ఇవన్నీ ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. మహారాష్ట్రలో ఇటీవలే ఓ విద్యార్థి తన మెడికల్ విద్య పూర్తి చేసినా ఉద్యోగం రాక, రుణ ఒత్తిడిని తట్టుకోలేక ప్రాణాలు తీసుకున్న ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆర్థిక ఒత్తిడి, నిరుద్యోగ భయాలతో యువత డబ్బు సంపాదించడానికి తక్షణ మార్గాలను వెతుకుతూ, ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల వలలో పడుతున్నారు. రమ్మీ, క్రికెట్ బెట్టింగ్, పోకర్ వంటి యాప్‌లు యువతను లాభాల ఆశతో మోసగిస్తున్నాయి. ఓడిపోయినప్పుడు అప్పులు పెరిగి, వారిని తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. గతేడాది మహారాష్ట్రలో ఓ యువకుడు రూ.12 లక్షలు బెట్టింగ్‌లో కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న ఘటన అందరికీ గుణపాఠం కావాలి. చైనా ప్రభుత్వం గేమింగ్ వ్యసనాన్ని నియంత్రించేందుకు కఠినమైన నిబంధనలు అమలు చేస్తోంది. యువత రాత్రిపూట గేమ్స్ ఆడకుండా, మితంగా గడపాలని నిబంధనలు పెట్టింది. కానీ భారత్‌లో ఇప్పటికీ సమర్థమైన నియంత్రణ లేదు. బెట్టింగ్ యాప్‌లు యువతను క్షణిక సంపద ఆశతో మోసం చేస్తున్నా, తల్లిదండ్రులు, సమాజం వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవడం లేదు. ఇక భారతదేశంలో మద్యం మరియు మాదక ద్రవ్యాల వినియోగం ప్రమాదకరంగా పెరుగుతోంది. అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) నిర్వహించిన అధ్యయనం ప్రకారం, యువతల 15-30 సంవత్సరాల వయస్సు గల యువతలో 60శాతం మందికి పైగా మద్యం లేదా ఇతర మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారు. సరదాగా మొదలైన ఈ అలవాటు కొంతకాలానికి తీవ్రమైన వ్యసనంగా మారి వారి జీవన ప్రమాణాలను పూర్తిగా దెబ్బతీస్తోంది. ఈ సమస్య కేవలం భారతదేశంలోనే కాదు. అమెరికాలో ప్రతి ఏటా దాదాపు వేలాది మంది మద్యం, మాదక ద్రవ్యాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. దక్షిణ కొరియాలో అధిక మద్యం వినియోగంతో పాటు ఆత్మహత్యల రేటు కూడా పెరుగుతోంది. భారత్ లో ప్రతి ఏడాదీ దాదాపు 13 వేల మంది మద్యం ప్రభావం వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారు. తాత్కాలికంగా సమస్యల నుంచి తప్పించుకోవడానికి మద్యం, డ్రగ్స్ వైపు వెళ్తున్న వారు, చివరకు మానసికంగా, శారీరకంగా పూర్తిగా కుంగిపోతున్నారు. భారతదేశంలో మద్యం దుకాణాల సంఖ్య పెరుగుతుండటం, డ్రగ్ మాఫియా పట్టు బిగుస్తుండటం, వాటికి నిరోధక చర్యలు తక్కువగా ఉండటంతో యువత మద్యం, డ్రగ్స్ వైపు ఆకర్షితులవుతున్నారు. మహారాష్ట్రలో పూణే, ముంబై లాంటి ప్రధాన నగరాల్లో కొకైన్, హెరాయిన్ వంటి ప్రమాదకర డ్రగ్స్ అధికంగా వినియోగంలో ఉన్నాయని నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదికలు చెబుతున్నాయి. యువత ఈ వ్యసనాల నుంచి బయటపడే మార్గాన్ని కనుగొనక, మానసిక స్థిరత్వాన్ని కోల్పోయి ఆత్మహత్యల వైపు వెళ్తున్నారు.



యువతలో వ్యసనాన్ని నయం చేసేందుకు అవసరమైన "డీ-అడిక్షన్ సెంటర్లు" దేశంలో తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం "నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ రిడక్షన్" కింద కొద్దిపాటి కేంద్రాలను నడుపుతున్నా, అవి చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి జిల్లాలో కనీసం ఒక ప్రభుత్వ డీ-అడిక్షన్ సెంటర్ ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ కేంద్రాల్లో చికిత్స ఖరీదైనదిగా మారిపోతుండటంతో, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా చికిత్స అందించే విధంగా బడ్జెట్ కేటాయించాలి. కుటుంబ సమస్యలు కూడా యువత మానసిక స్థితిని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. తల్లిదండ్రుల మధ్య తరచూ గొడవలు, విడాకులు, పిల్లలపై నిర్లక్ష్యం %-% ఇవన్నీ పిల్లల ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ఓ ఇంట్లో ప్రేమతో పెరిగిన పిల్లలు భవిష్యత్తును ధైర్యంగా ఎదుర్కోగలరు. కానీ తల్లిదండ్రుల విభేదాల మధ్య పెరిగిన పిల్లలు అస్థిరతను అనుభవిస్తూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభిప్రాయాలను పట్టించుకోకపోతే, వారి మనోవేదనను అర్థం చేసుకోకపోతే, యువత ఒంటరితనంతో పోరాడుతూ చివరకు ఆత్మహత్య అనే తప్పుడు నిర్ణయానికి వెళ్తున్నారు. ప్రస్తుతం భారత ప్రభుత్వం "ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ వెల్ఫేర్ సెంటర్స్" కింద కొన్ని కేంద్రాలు నడుపుతున్నా, అవి చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి జిల్లా కేంద్రంలో "ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్" ఏర్పాటు చేయాలి. పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా " పాజిటివ్ పెరెంటింగ్" అనే అవగాహన తరగతులు ఏర్పాటు చేయాలి. ఈ సమస్యను అరికట్టేందుకు సమాజం, కుటుంబాలు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి. స్కూళ్లు, కాలేజీల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు వారి అభిరుచులను బట్టి మార్గదర్శనం చేయాలి. మద్యం, మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠినమైన చట్టాలు అవసరం. బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల నియంత్రణకు చైనా, దక్షిణ కొరియా లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకోవాలి. ఒక యువకుడు లేదా యువతి ప్రాణాన్ని కోల్పోయినప్పుడు, బాధ కుటుంబానికే కాదుబీ అది సమాజం, దేశం కూలిపోయే ఓ కీలకమైన ఆస్తి. "నీ సమస్య నాకు ముఖ్యం" అని యువతకు చెప్పగలిగితేనే, వారి ప్రాణాలను కాపాడగలం. పరణనికి ప్రణగా ప్రేమించ బిడ్డలను కోల్పోయిన కుటుంబాల్లో వెలసే నిశ్శబ్ద కేకలు మళ్ళీ వినిపించకుండా, అందరం యువత శ్రేయస్సు కోసం మంచి మార్గదర్శకాలతో ముందుకు రావాల్సిన సమయం ఇది.



వ్యాసకర్త
భాగన్నగారి రవీందర్ రెడ్డి
ఎం.ఏ జర్నలిజం

# మేమెంతో మాకంతా.. బీసీల పోరు గర్జన...!

## ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఛలో ఢిల్లీ బీసీల పోరు గర్జన...!!

## జనగామ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు దూడల సిద్దయ్య గౌడ్...!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

దేశ వ్యాప్తంగ కులగణన చేపట్టాలని, మేమెంతో... మాకంతా అంటూ... తెలంగాణ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లను 42.72 శాతంకు పెంచుతూ... అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటు సమావేశాలలోనే ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని... బిసి సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వారి ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ఛలో ఢిల్లీ... బీసీల పోరు గర్జనకు... భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దూడల సిద్దయ్య గౌడ్ మాట్లాడుతూ... రిజర్వేషన్లు ఎవరిచ్చే బిచ్చం కాదని... ఇది బీసీల సామాజిక హక్కున్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి పది సంవత్స రాలకు జరిగే జాతి గణనలో బిసి కులగణన కూడ చేపట్టాలన్నారు. ఈ సంవత్సరంలో ఎన్డీఎ ప్రభుత్వం జనగణన చేపట్ట నున్నందున ఇందులో బిసి కులాల గణన జరిపి తీరాల్సిందేనని కుల గణన చేస్తామని బిజెపి పార్టీ పార్లమెంటు బయట, లోపల స్పష్టంగా హామి ఇచ్చింది కాని ఇచ్చిన హామిని విస్మరించి ఇప్పుడు బిసి కుల గణన చేస్తే దేశ సమగ్రత దెబ్బ తింటది అంటు కొత్త రాగం ఎత్తుకుందని విమర్శించారు. ఎస్సి, ఎస్టీలకు, మహిళలకు, వివిధ మతాల వారికి కుల గణన చేస్తే దేశ సమగ్రత దెబ్బ తినదా..? కేవలం బీసీలకు చేస్తేనే దెబ్బతింటుందా? ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. బీసీల కులగణన చేయాలని పార్లమెంటు లో ప్రాతినిధ్యం ఉన్న ఎన్డీఎలో భాగస్వామ్యం ఉన్న పార్టీలతో సహా అందరు మద్దతు ఇచ్చారని, ఒక్క బిజెపి పార్టీ మాత్రమే బిసి కులగణనను వ్యతిరేకిస్తు ఏకంగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసిందన్నారు. బిసి కులాల లెక్కలు తేల్చి బీసీల వాట బీసీలకు ఇస్తే దేశం ఇంక పటిష్టంగా ఉంటుందని, 60 శాతం ఉన్న బీసీల అభివృద్ధి దేశాభివృద్ధిగా చూడాలని, బిసి రిజర్వేషన్ల పై తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్రం ఆమోదించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి అమ్మ పెట్టదు అడుక్కో నివ్వదు అన్నట్టు ఉన్నదన్నారు. కేంద్రం బీసీల లెక్కలు తీయదు, రాష్ట్రాలు చేసిన లెక్కలకు ఆమోదం తెలపదు తెలంగాణ రాష్ట్రంలో బీసీలు చేసిన పోరాటం మూలంగ కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్ గౌడ్, కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, బిసి సంక్షేమ సంఘం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇంచార్జీ గంటి ఉపేందర్ యాదవ్, సట్ల వెంకట రమణ గౌడ్, ఓబీసీ జనగామ జిల్లా కార్యదర్శి ఈదుల ఉప్పలయ్య గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా రజక చైతన్య సంఘం అధ్యక్షుడు ఎదునూరి రవీందర్, మాజీ ఎంపీటీసీ సలేంద్ర శ్రీనివాస్ నాయకులు దేవులపల్లి నారాయణ, కర్రె రాజు, తాళ్లపల్లి శివ, జూపల్లి మల్లేశం, గుజ్జుల మధు, చిక్కుడు వెంకటేశం, ములుగూరి అశోక్ గౌడ్, బత్తిని అశోక్ గౌడ్, వనమైన వెంకటేష్ గౌడ్, పి.జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో రంజాన్ పండుగ వేడుకలో పాల్గొన్న వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జనిగే వెంకటేష్ యాదవ్



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

మంచాల మండలం రంజాన్ పండుగ సందర్భంగా ఆరుట్ల గ్రామంలో ఉన్న ఈద్గా దగ్గరకు వెళ్లి హాలయి బాలయి తీసుకుంటూ రంజాన్ పండుగ ముస్లింసోదరులకుశుభాకాంక్షలు తెలిపిన మంచాల వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి,డైరెక్టర్లు.జనిగే వెంకటేష్ యాదవ్,పంది రమేష్,మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాము లు ముదిరాజ్, జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి,సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్,అనంతరం ముస్లిం సోదరులు వారి సంప్రదాయ దుస్తులతో సన్మానించారు. సిర్ కుర్మ సేవించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు జిలానీ,సలాం, జానీ,ఖలీల్, సద్దాం,బురన్, గప్పర్, అమీర్,పాషా,హజిమ్,సజీన్ చాన్ను,తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సీయూ భూముల వేలాన్ని వెంటనే నిలిపి వేయాలి...

### భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.. బి.ఆర్.ఎస్ నేత రవీందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టేందుకు కుట్రలు పన్నుతుండటం సరైంధి కాదని,. హెచ్ సీయూ భూములను అమ్మాలని చూడటం అన్యాయమని ధ్వజమెత్తారు. యూనివర్సిటీ భూములను అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణమనీ, ప్రభుత్వ నిర్ణయంతో హెచ్ సీయూ యూనివర్సిటీ ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. 400 ఎకరాల భూములను వేలం వేయాలని ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ పరిధిలోని పచ్చని చెట్లను నరికివేయడానికి ప్రభుత్వం పాల్పడటం కరెక్ట్ కాదన్నారు. ఆదివారం వర్సిటీ ప్రాగణంలో జేసీబీలతో చెట్లను కూల్చివేసి నేలను చదును చేసేందుకు పాల్పడ్డారని, అడ్డు వచ్చిన విద్యార్థులపై ఇష్టారాజ్యంగా దాడులు చేయడంపై రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విద్యార్థులతో ఆటలు ఆడోద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీసుల ద్వారా భయ పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించాలనే కుట్రలు పన్నుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 400 ఎకరాలను వేలం వేయాలనుకునే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని, లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.




## తిరుమలగిరిలో రంజాన్ వేడుకలు

### మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్

**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి పట్టణ కేంద్రంలో పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు సందర్భంగా తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ పట్టణ కేంద్రంలోని ఈద్గా దగ్గర ముస్లిం సోదరుల ప్రార్థన అనంతరం వారిని అలింగనం చేసుకుని వారందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు. వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ఆధ్యాత్మిక భక్తికి స్వీయ క్రమశిక్షణకు ఉత్తమ సమయంగా భావిస్తారని సమాజంలో కృతజ్ఞత ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేద ప్రజలను ఆదుకోవడానికి వారికి దానం చేయడానికి కోపాన్ని నిగ్రహించుకోవడానికి ఈ రంజాన్ పండుగ జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల శ్రీను, కొంపల్లి రాము గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేష్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోండ్ల వంశీ, 14వ వార్డు ఇంచార్జ్ పత్తి పురం సుధాకర్, కాంగ్రెస్ నాయకులు మాసంపల్లి మోహన్, బేతు లింగయ్య, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ వేడుకలలో పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ మైబు పాషా ఇంటి వద్ద రంజాన్ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని వారు ఇచ్చిన విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు కోత్తపల్లి సుబ్బయ్య షేక్ బోదుల్ షేక్ మహాబూబ్ పాషా షేక్ నాగుల్ పాషా సైదా లాల్ పాషా నాగుల్ అక్బర్ జావిద్ భూచక్రవర్తి నవీన్ నజీర్ పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న పల్లా కిరణ్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పల్లా కిరణ్ మాతృమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగాఖమ్మం నగరంలోని అన్ని వర్గాల నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా నిజమైన ప్రజా నాయకులు బడుగు బలహీన వర్గాల పెన్నిధి కీర్తిశేషులు పల్లా జాన్ రాములు అడుగుజాడల్లో నడుస్తూ పల్లా కిరణ్ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను నెమరు వేసుకొని మహిళలు పల్లా కిరణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి ని మర్యాదపూర్వకంగా కలిసిన బోయిన వేణు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఖమ్మం వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్కని ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సూర్యాపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు.

## ముస్లిం సోదరులతో కిక్కిరిసిన పేట ఈద్గా



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సోమవారంరంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం మత పెద్దలను, ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి. అనంతరం పేటలో పలు ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు వారి నివాసాలకు వెళ్లి ఆతిధ్యం స్వీకరించిన జగదీష్ రెడ్డి.మైనార్టీల ఫోటోలు, చిన్నారుల సెల్ఫీలతో సందడిగా సాగిన రంజాన్ వేడుక. ఈ యొక్క కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్ నెమ్మది బిక్షం,మారి పెద్ద శ్రీనివాస్ గౌడ్, పుట్ట కిషోర్, జీడి బిక్షం మాది శ్రీనివాస యాదవ్, బి ఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# కడ్తాల్‌లో ఏప్రిల్ 2న మాజీ మంత్రి హరీష్ రావు సభ

## - సభ స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

ఏప్రిల్ 2న కడ్తాల్ మండలానికి మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు రానున్న సందర్భంలో సోమవారం సరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయిన్ గుట్ట తండాలో సభా స్థలాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు రాకను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నియోజకవర్గం నుండి ప్రతి కార్యకర్త ముందుకు వచ్చి సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి మాజీ సర్పంచులు నరసింహా గౌడ్ యాదయ్య రవీందర్ రెడ్డి హరిచంద్ నాయక్ భాగ్యమ్మ జంగయ్య మాజీ ఎంపిటిసిలు లచ్చి రామ్ నాయక్ ప్రియా రమేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య నాయకులు రామకృష్ణ జంగయ్య శ్రీను అంజి సోమ్లా బాబూజీ రాజేష్ వినోద్ గోపాల్ వెంకటయ్య రాజు పర్వతాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డిపట్టణంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద,మసీద్ ల వద్ద ప్రార్ధనలు జరిగాయి. దీనికి ఈ ప్రాంతంలోని ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఏసిసి సభ్యుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేనారెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐసిసి సభ్యుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మరియు సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి మాట్లాడుతూ ముస్లింలు పవిత్ర రంజాన్ మాసమంతా ముస్లిం సోదర,సోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర దీక్షలు చేసి,చివర రోజైన నేడు రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. మత సామరస్యానికి,భక్తి భావానికి ప్రతీకైన రంజాన్ మనలో క్రమశిక్షణ,దాతృత్వం,సోదర భావాన్ని పెంపొందించి కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ,రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని. అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా. కోరుతున్నాను ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

